
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 28, ఆగష్టు 2023 | 16 పేజీలు


## యాదాద్రిలో వైభవోపేతంగా పవిత్రోత్సవాలు



2లో...




# బీఆర్ఎస్‌లో.. లుకలుకలు

నల్లగొండటౌన్ ప్రభాతవార్త :ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్‌లో లుకలుకలు మొదలయ్యాయి. జిల్లాలో పార్టీ అంతటా ఒక్క తాటిపై ఉందని అది కూడా మంత్రి నాయకత్వంలో పటిష్టంగా ఉండని అధిష్టానం గీసిన గీత దాటరని రాష్ట్ర నాయకత్వం భావించింది. తాము చేసిన నిర్ణయాలకు అనుగుణంగానే నేతలు పనిచేస్తారని అనుకున్నారు. కానీ అందుకు పూర్తి విరుద్ధంగా జిల్లాలో పార్టీ లైన్ దాటడాలు విమర్శలు అందుకుని అధిష్టానానికే సవాల్ విసురుతున్నారు.

### ఉమ్మడి నల్లగొండలో పార్టీకి అంతటా తిరుగుబాటే

**అంతా అధిష్టానం నిర్ణయమే..**

రానున్న ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి విజయం సాధించి అధికారంలోకి రావలనేది బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ లక్ష్యం. దానికి అనుగుణంగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు అందరికీ తిరిగి టికెట్లు కేటాయించారు. వీరిలో కంచర్ల భూపాల్‌రెడ్డి(నల్లగొండ), కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి (మునుగోడు), చిరుమర్తి లింగయ్య(నకిరెకల్), రమావత్ రవీంద్రకుమార్ (దేవరకొండ), నల్లమోతు భాస్కర్‌రావు (మిర్యాలగూడ), శానంపూడి సైదిరెడ్డి(హుజూర్‌నగర్), బొల్లం మల్లయ్యయాదవ్ (కోదాడ), గుంటకండ్ల జగదీష్‌రెడ్డి (సూర్యపేట), గాదరి కిషోర్‌కుమార్ (తుంగతుర్తి), పైళ్ల శేఖర్‌రెడ్డి(భువనగిరి),గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి (ఆలేరు), నోముల భగత్(సాగర్) సిట్టింగ్ ఎమ్మెల్యేలందరినీ అభ్యర్థులుగా

2లో..




# ఒప్పంద ఉపాధ్యాయుల.. నిరీక్షణకు తెర

567 మంది ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్దీకరణ

హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

రెండు రోజుల్లో వెలువడనున్న ఉత్తర్వులు

సీఎం కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు



2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట

విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ఒక వైపు వృత్తి విలువలను పెంపొందిం చుకుంటూ మరో వైపు విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు. విజ్ఞానవంతులుగా తయారు చేసి వారి లక్ష్యాల సాధనకు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. వివిధ రంగాల్లో విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించారంటే వెనుక ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. వారి ప్రోత్సాహం, సూచనలు, సలహాలు, నాణ్యమైన విద్యాభోదనతోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంది. సర్వీస్ క్రమబద్దీకరించాలని పోరాటాలు నిర్వహించారు. పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. సర్వీస్ క్రమబద్దీకరణ జరుగుతుందనే ఆశతో గత 16 ఏళ్లుగా పనిచేస్తున్నారు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి



8లో...

## సూర్యాపేటలో పోటా పోటీగా ఆందోళనలు

భూములు ఇప్పించాలంటూ భాదితుల రాస్తారోకో

అక్రమ కేసులు ఎత్తివేయాలని జానయ్య మద్దతుదారుల ధర్నా



సూర్యాపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త

సూర్యాపేట పట్టణంలో ఎన్నికల వేడి మొదలైంది. పోటా పోటీ ధర్నాలతో జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. ఆందోళనలను విరమించేందుకు పోలీసులకు సవాల్‌గా మారింది. పోటా పోటీ ఆందోళనలతో



8లో...

## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

నల్లగొండ పట్టణంలో డి.ఈ.ఓ కార్యాలయం, డైట్ కళాశాలలో పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసిన కలెక్టర్



8లో...

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

15 మందికి తీవ్ర గాయాలు

నూతనకల్ 27 ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సును వెనక నుండి ఢీకొట్టిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని బిక్కుమల్లలో చోటు చేసుకుంది. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ

# బిఆర్ఎస్‌లో లుకలుకలు ..

(మొదటి పేజీ తరువాయి..)

### అంతటా తిరుగుబాటే..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తిరిగి వచ్చే ఎన్నికలలో పోటీ చేయడానికి పార్టీ అధినేత కెసిఆర్ అవకాశం ఇవ్వడం పట్ల ఆయా నియోజకవర్గాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యేలకు తిరుగుబాటు ఎదురవుతుంది. మంత్రి జగదీష్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఆయనతోపాటు మరికొందరు కూడా ఉన్నట్లు సమాచారం. రెండు రోజులక్రితం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వచ్చే ఎని ్నకలలో తనకు సపోర్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు ఇంటికి వెళ్లారు. అయితే ఆయన ఇంట్లో ఉండి కూడా కలవడానికి ఇష్టపడకుండా లేనని చెప్పించినట్లు సమాచారం. మల్లయ్యయాదవ్‌ను మారా ్చలని తెలంగాణ ఉద్యమకారుడు శశిధర్‌రెడ్డి సిఎం కెసిఆర్‌కు విన్నవించినట్లు తెలిసింది. తుంగతుర్తి అభ్యర్థిగా గాదరి కిశోర్‌ను ప్రకటించడాన్ని వ ్యతిరేకిస్తూ గిడ్డంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ మందు ల సామేల్ తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి నిరసన తెలిపారు. అంతేగాకుండా నియోజకవర్గ ంలో స్థానికత పేరుతో ఎసీ ్ససామాజికవర్గం పేరుతో పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు వినికిడి. నకిరెకల్ నియోజకవర ్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు టికెట్ కేటాయించడం నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తన అనుచరులతో కలిసి పార్టీకి రాజీనామా చేశారు. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీ అభ్యర్థిని ఓడించి తీరుతానని ప్రతినబూనారు. మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పట్ల బై ఎలక్షన్‌లో కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయినప్పటికీ ఇపుడు కూడా ఆయనకే టికెట్ ఇవ్వడం పట్ల అక్కడ టికెట్ కోసం ఆశపడ్డ నేతలు ఆగ్రహంతో రగిలిపోతున్నారని సమాచారం. నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్న నేతలు ఎమ్మెల్యేకు పొసగడం లేదు.

బయటకు చెప్పకపోయినా అంతర్గతంగా వారి మనస్సులో ప్రస్తుత ఎమ్మెల్యేలను ఓడించాలని గట్టిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆలేరు నియోజకవర్గంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, భువనగిరి నియోజకవర్గంలో జడ్‌పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి టికెట్ ఆశించి భంగపడ్డారు. దీంతో వాళ్లంతా ప్రస్తుతం ఎమ్మెల్యేకు సహకరించే పరిస్థితి లేదని సమాచారం. నల్లగొండ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమకారుడు, పార్టీరాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి టికెట్ ఆశించారు. చివరికి సిట్టింగ్ ఎమ్మెలే ్య కెసిఆర్ మరోసారి అవకాశం ఇవ ్వడంతో కిషన్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగనున్నాడు. మరో బిసి నాయకుడు, స్థానిక కౌన్సిలర్ పిల్లి రామరాజుయాదవ్ నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గంలో బలమైన పట్టు సాధించాడు.

ఈ ఎన్నికలలో పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించాడు. ఇలా ప్రతి నియోజకవ ర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్దగా ఎవరు మాట్లాడినట్లు కనిపించడం లేదు.

ఇప్పటికే అధికార పార్టీ పట్ల ప్రజలలో సానుకూలత లేదని అందరు భావిస్తున్నారు. రాష్ట్రంలో మెజార్టీ సీట్లు సాధించి అందులో భాగంగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ సీట్లు కైవసం చేసుకొని అధికారంలోకి రావాలని కెసిఆర్ భావిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కాబట్టి వచే ్చ ఎన్నికలలో ప్రజలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి మరి..

# యాదాద్రిలో వైభవోపేతంగా పవిత్రోత్సవాలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

శ్రీయాదాద్రిలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్న పవిత్రోత్సవములలో భాగంగా రెండువ రోజున ఉదయం అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర, మూర్తి మంత్ర హోమములు జరిగాయి. విశేషంగా జితంతే స్తోత్రంతో హోమాన్ని నిర్వహించి పూర్ణాహితి గావించారు. అనంతరం శ్రీస్వామి వారికి పవిత్రధారణ చేశారు. సాయంత్రానికి శంఖరానికి షోఢ చోపచారములు అందించి పవిత్ర ధారణ జరిపించారు. నేడు ఉదయం మహాపూర్ణాహుతి వైభవంగా జరుగనుంది. అనంతరం ఆచార్యాది అర్చకులకు భకులందరిని పవిత్రతను అందజేశారు.

# సూర్యాపేటలో పోటా పోటీగా ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి..)

జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనలు విరమింపజేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ భూ ఆక్రమణలకు పాల్పడ్డాడంటూ ఆదివారం జనగాం క్రాస్‌రోడ్డు వద్ద భాదితులు ధర్నా చేపట్టారు. ఆక్రమించుకున్న భూములను ఇప్పించాలంటూ భాదితులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కిలోమీటర్ దూరం వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు బాధితులకు సర్ధిచెప్పి ఆందోళన విరమింపజేశారు. మరో వైపు వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన సతీమణి, 13వ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుక, ఆయన మద్దతుదారులు డిమాండ్ చేశారు. బహుజన వాదం ఎత్తుకున్నందుకే మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కక్ష కట్టి తన భర్తపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని రేణుక ఆరోపించారు. మంత్రికి అనుకూలంగా ఉన్నప్పుడు మంచి, లేకపోతే కబ్జాకోరా అని ప్రశ్నిస్తూ ఈ విషయానికి మంత్రి జగదీష్‌రెడ్డి సమాధానం చెప్పాలని రేణుక డిమాండ్ చేశారు. ఒక్క రోజులోనే 71 కేసులు నమోదు చేయించడం వెనుక మంత్రి హస్తం ఉందని ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు. తన భర్తకు ప్రాణహాని జరిగితే అందుకు మంత్రి జగదీష్‌రెడ్డి భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆమె జానయ్యయాదవ్ మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. పోలీసులు ముందస్తుగా రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి కట్టడి చేశారు. ఆందోళనకారులకు నచ్చజెప్పి వెనక్కి పంపించారు. ఎలాంటి భూకబ్జాలకు పాల్పడలేదని ప్రత్యక్షంగా రుజువు చేయిస్తానని వట్టె జానయ్యయాదవ్ విలేకరుల సమావేశంలో పలుమార్లు స్పష్టం చేశారు. అయినప్పటికీ అక్రమ కేసులు బనాయించి అణచివేసే చర్యలకు పాల్పడుతున్నారని జానయ్యయాదవ్ సతీమణి రేణుక పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ..

(మొదటి పేజీ తరువాయి..)



శివారులో 365 జాతీయ రహదారిపై బంగ్లా నుండి సూర్యాపేటకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వెనక నుండి లారీ ఢీకొట్టడంతో బస్సు అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉందని బాధితులు తెలిపారు. గాయాలపాలైన వారిని 108 వాహనం ద్వారా చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# ఒప్పంద ఉపాధ్యాయుల నిరీక్షణకు తెర


(మొదటి పేజీ తరువాయి..)

కెసిఆర్ ఒప్పంద ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణకు సంబంధించి దస్త్రంపై ఈ నెల 25న సంతకం చేయడంతో 16 ఏళ్ల వారి నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఒప్పంద ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రతి విద్యా సంవత్సరం కొన్ని ప్రారంభిస్తుంది. పేద విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతుంది. ఈ క్రమంలోనే కాంట్రాక్టు ఉపాధ్యాయులు కూడా విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ విద్యార్థుల పురోభివృద్ధికి పాటుపడుతున్నారు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోదించడం తదా ్వరా మెరుగైన ఫలితాలు సాధిస్తుండడంతో ప్రభుత్వం కూడా గురుకుల పాఠశాలల ఏర్పాటుకు మొగ్గు చూపుతుంది. ఉపాధ్యాయులు కూడా విధి నిర్వహణలో ఎంతో శ్రమిస్తున్నారు. గురుకుల కళాశాలల్లో సైన్స్ విద్యార్థులు ఎంసెట్, నీట్‌లో కూడా సీట్లు సాధిస్తూ ప్రతిభను చాటుకుంటున్నారు. దీంతో పాఠశాలల పేరు ప్రతిష్టలు ప్రతి ఏటా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులు కూడా విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ తమ వంతు భాద్యతలను క్రమం తప్పకుండా పాటిస్తున్నారు. వారంలో రెండు, మూడు రోజులు నైట్ స్టడీస్, నెలలో ఒకటి, రెండు రోజులు హాలిడే డ్యూటీస్, ఒక రోజు నైట్ స్టేతో పాటు హౌస్ టీచర్స్ విధులను కూడా నిర్వహిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సర్వీస్ క్రమబద్ధీకరించడంతో శ్రమకు ఫలితం దక్కిందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 నుండి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొందరికి వయో పరిమితి కూడా మీద పడింది. ప్రభుత్వ ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకునే అర్హత లేకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం వారి సర్వీస్ క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ ్వడం వారిలో ఆశలు చిగురించాయి. ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకుని పనిచేస్తున్న వారు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలంటే సమయం ఉండడం లేదు. పాఠశాలల్లో విధుల నిర్వహణ భారం అధికమవడంతో ప్రత్యామ్నాయ మార్గాలు లేక కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ సర్వీస్ క్రమబద్ధీకరణకై ఎదురు చూడక తప్పలేదు. వారి శ్రమను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రంలో 567 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణకు నిర్ణయించింది. వీరిలో 507 మంది మహిళలు, మిగిలిన 60 మంది పురుషులు ఉన్నారు. జీవో 38 ప్రకారం ఒప్పంద ఉపాధ్యాయుల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫైల్‌పై సంతకం చేయడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపింది. ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలుపుకున్నారని వారంటున్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులకు గతంలో వేసవి సెలవుల్లో వేతనాలు చెల్లించలేదు. తెలంగాణ ప్రభుత్వం 12 నెలల వేతనం చెల్లించడంతో పాటు రెగ్యులర్ టీచర్లతో సమానంగా సెలవులు కూడా మంజూరు చేసింది. పిఆర్‌సిని వర్తింపజేసింది. బకాయి పడిన ఏరియర్స్‌ను కాంట్రాక్టు ఉపాధ్యాయులకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ప్రస్తుతం రెగ్యులర్ చేయడంతో వారి సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. రెండు, మూడు రోజుల్లో సర్వీస్ క్రమబదీ ్ధకరణకు సంబంధించి ఉత్తర్వులు వెలువడనున్నాయి. సర్వీస్ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో రెండు రోజులుగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలకు ఉపాధ్యాయులు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యమంత్రికి జీవితా ంతం రుణపడి ఉంటామని వారు అంటున్నారు. ముఖ్యమంత్రితో పాటు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, గురుకుల కార్యదర్శి నవీన్ నికోలస్‌కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ సర్వీస్ క్రమబద్ధీకరించడంతో ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంగా పనిచేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పాటుపడనున్నారు. గురుకులాలు మెరుగైన ఫలితాలు భవిష్యత్‌లో సాధిస్తాయని ఆశిస్తున్నారు. వీరి సర్ వ్యస్ క్రమబద్ధీకరణతో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికపై పనిచేసే ఉపాధ్యాయులు లేరు. అందరి సర్వీస్ క్రమబద్ధీకరణ జరిగినట్లే. ప్రభుత్వం కూడా ప్రస్తుతం పాఠశాలల్లో శాశ్వత ప్రాతిపదికనే ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే.

# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**

కొత్తగా ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, ఓటరు జాబితాను సరి చూసుకోవడం వంటివి చేపట్టేందుకు ఆగస్టు 26,27 తేదీలతో పాటు వచ్చే నెల సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు ప్రచార కార్యక్రమాలుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ముఖ్యంగా ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అదేవిధంగా ఎవరైనా చిరునామా మార్పు, పేర్లలో తప్పు ఉన్నట్లయితే సరిచేసుకోవాలని ఆయన కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రత్యేక ప్రచార రోజులలో భాగంగా ఆదివారం ఆయన



నల్లగొండ పట్టణంలో డి.ఈ.ఓ కార్యాలయంలో 61,63 నెంబర్ పోలింగ్ కేంద్రాలు, డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన 75,76,78,81 పోలింగ్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 26,27తో పాటు సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమ రోజులుగా నిర్వహించడం జరుగుతున్నదని ఈ నాలుగు రోజుల్లో ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్‌స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలోనే ఉంటూ ఎవరైనా 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకున్నట్లయితే వారికి ఫారం 6 ఇవ్వడం, అదేవిధంగా చిరునామా మార్పు, చనిపోయిన వారి పేర్లు శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటరు పేరు తొలగింపు వంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలను తనిఖీ సందర్భంగా కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందకు వచ్చిన ఫారాలు, చనిపోయిన ఓటర్లు వివరాలు, దివ్యాంగులు, డుప్లికేట్ ఓటర్ ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. 18 నుండి 25 సంవత్సరాలు వయసు పూర్వయినప్పటికి ఇంకా ఓటరుగా నమోదు చేసుకోకుండా ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న ఫారాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని, ఇలాంటి వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలి

## ః యాదవ సంఘం నాయకులు

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 27ః

కేసీఆర్ ఆదేశానుసారం బీఆర్ఎస్ నాయకులు సమన్వయంతో కలిసి పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని యాదవ సంగం నాయకులు సూచించారు. అదివారం హాలియా లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ రెండవ సారి నోముల భగత్‌కు పోటీకి అవకాశం కల్పించిని కేసీఅర్‌కు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నామన్నారు. దశబ్దాకాలంగా సాగర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసింది నోముల కుటుంబం అని అలాంటి కుటుబాన్ని స్థానికేతరుడు అని మాట్లాడడం హస్యాస్పదమన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీల నాయకత్వాన్ని అనగదొక్కేందుకు కుట్ర జరుగుతుందన్నారు. సీఎం కేసీఅర్ నిర్ణయాన్ని స్వాగతించి బీఅర్ఎస్ పార్టీకి మోసం చేయకుండా ఎమ్మెల్యే భగత్ విజయానికి కృషి చేయాలన్నారు.



కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, అనుముల మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నిడమనూరు ఎంపీపీ బొల్లం జయమ్మ, సలహాదారులు రవి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్యయాదవ్, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, లింగయ్య, సీనియర్ నాయకులు జాల పాపయ్య, మండలి చిన లింగయ్య, రాహుల్, లింగయ్య, చేగొండి కృష్ణ పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలిః కెఎస్ నవీన్‌జీ

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 27ః

రాబోయో ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీజేపీ పీర్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కర్నాటక ఎమ్మెల్సీ కెఎస్ నవీన్‌జీ పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ శాఖ చేపట్టిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన ముగింపు సందర్భంగా అదివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని నేను పర్యటించానని ఎమ్మెల్యే నోముల భగత్ ఉప ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నేరవేర్చలేదన్నారు. బీఅర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని విమరి్శంచారు. బీజేపీ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు కంకణాల నివేదితరెడ్డి, మండల అధ్యక్షులు ఏర్కొంట నర్సింహా, మామిడి వినోద్, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, పునీత్, శంకర్, సాయి, కొమ్ము రామదాసు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 2,3,4 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 27ః




సెప్టెంబర్ 2,3,4 తేదీలలో హాలియాలో జరిగే ఎస్ఎఫ్ఐ 44వ నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేస్, ఖమ మ్మంపాటి శంకర్‌లు పిలుపునిచ్చారు. అదివారం హాలియాలోని సుందరయ్య భవన్‌లో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లా విద్యార్ది ఉద్యమానికి నాయకత్వం వహిసుతన్న విద్యార్థుల సమస్యలపై, సమస్యల పోరాటాలు నడపుతున్న 250 ప్రతినిధులు ఈమహాసభలో పాల్గొనున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభత్వం విద్యారంగానికి మతోన్మాద భావాలు చూపిస్తూ దేవ విశ్వ విద్యాలయాల్లో అభ్యుదయ భావాజాలుపై దాడులను పెంచుతుందని విమర్శించారు. మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా స్గగల నాయకులు అవుతా సైదులు, కొండేటి శ్రీను, వెంకన్న, మాజీ ఎస్ఎప్ఐ నాయకులు పేర్ల బాలు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీస్, కోరే రమేస్, చందు, నవీన్, బ్రహ్మం, మధు, రాహుల్, సాయి, పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభకు తరలిన పార్టీ శ్రేణులు

నడిగూడెం, ఆగస్టు 27 ప్రభాతవార్త

ఖమ్మం పట్టణంలో నిర్వహించిన బిజెపి భరోసా సభకు మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల నుండి పార్టీ శ్రేణులు ఆదివారం తరలివెళ్లారు. రైతు గోస - బిజెపి భరోసా సభకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వస్తున్నందున గ్రామంలో ప్రదర్శన నిర్వహించి నాయకులు తరలి వెళ్లారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమన్నారు. బిజెపికి ఆదరణ పెరిగిందని, రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలతో భయబ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు

కోదాడ టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త



కోదాడలో వరుస దొంగతనాలతో పట్టణ వాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున శ్రీనివాస థియేటర్ సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న లక్ష్మీ ఎలక్ట్రికల్స్ యజమాని బెల్లంకొండ రఘు అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో తన వ్యవసాయ పొలంలో ఉప్పలమ్మ దేవతకు పండుగ నిర్వహించే ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు అక్కడికి వెళ్లారు. తన బావమరిది మురళి ఉదయం 5 గంటలకు హైద్రాబాద్ నుండి కోదాడలో ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులన్నీ పగుల కొట్టి ఉన్నాయి. విషయం గ్రహించిన మురళి తన బావ రఘుకు సమాచారం అందించారు. అప్పటికే తలుపులు, తాళాలు పగులకొట్టి ఉన్నాయి. ఇంటిలో దొంగలు పడి సుమారు రూ. 10 లక్షలు నగదు దొంగిలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇదే రీతిలో పట్టణంలో అనేక దొంగతనాలు చోటుచేసుకున్నాయి. పోలీసులు గస్తీ పెంచాలని కోరుకుంటున్నారు. ఎవరూ లేని ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు.

# పేద కుటుంబాన్ని ఆదుకోవాలి

మునగాల, ఆగస్టు 27 ప్రభాతవార్త



అంగ వైకల్యం, అనారోగ్యంతో పేదరికంలో ఉన్న మండల కేంద్రానికి చెందిన వెగ్గళం రాంబాయమ్మ, ఆమె కుమారుడు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆదుకోవాలని బీసీ విద్యార్ధి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన రాంబాయమ్మ కుటుంబా నికి బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదితులు గత 30 సంవత్సరాలుగా పూరి గుడిసెలో నివసిస్తున్నారని, ఇప్పటికైనా దాతలు స్పందించి సదరు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన గృహలక్ష్మి, చేతి, కులవృత్తుదారులకు అందించే లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలన్నారు. సంక్షేమ పథకాలు భాదిత కుటుంబానికి రాజకీయ నాయకుల జోక్యంతో వారికి అందడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోవాలని లేని ఆమరణ నిరహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్, బీసీ సంఘం దొంతగాని నవీన్‌గౌడ్, పరశురాం, సొల్లేటి వెంకటేశ్వర్లు, రామ్‌లక్ష్మణ్, శివకుమార్, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను పూజించడం మన సంప్రదాయం

కోదాడ రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా ఆదివారం నాభిశిల, గ్రామ దేవతలకు ఆదివారం ఎంపిపి చింత కవితా రాధారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం మన తెలంగాణ సంప్రదాయమన్నారు. గ్రామాన్ని, గ్రామ ప్రజలను, పశుపక్ష్యాదులను చల్లగా కాపాడి గ్రామానికి అండగా నిలిచే గ్రామ దేవతలకు పూజలు నిర్వహించుకోవడం ఆచారమని, ఆ ఆచార వ్యవహారాలకు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు. సీఎం కెసిఆర్ పాలనలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పరిపాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం

మాడ్గులపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త

మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామపంచాయితీ పరిధిలోని గణపతివారి గూడెం గ్రామానికి చెందిన ఆకారపు పుల్లమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామపంచాయితీ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి భర్త ఆకారపు మల్లయ్యను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషణ్ ఆధ్వర్యంలో బోజన సదుపాయం

బొమ్మకల్లు పంచాయితీ పరిధిలోని గణపతివారి గూడెం గ్రామానికి చెందిన ఆకారపు పుల్లమ్మ మృతి చెందిన విషయాన్ని గ్రామపంచాయితీ సర్పంచ్ మారుతి వెంకరెడ్డి ద్వారా తెలుసుకున్న మిర్యాలగూడ ఎంఎల్‌శ్రీ నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిదార్థ సహకారంతో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి అంత్యక్రియలకు వచ్చిన బంధుమిత్రులకు కుటుంబ సభ్యులకు 200మందికి అవసరమైన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.



# అన్నప్రాసన కార్యక్రమం

మునగాల, ఆగస్టు 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధ వృద్దా శ్రమంలో మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన బారి లక్ష్మయ్య మంగమ్మ దంపతుల మనవరాలు శాన్విక అన్నప్రాసన కార్యక్రమం పురస్కరించుకుని ఆశ్రమంలో ఉన్న వృద్దులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. వేమూరి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలన్నారు. మానవ సేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, అఖిల దంపతులు, బొబ్బిలి రాజా, కవిత, బారి వేణు, మంగమ్మ, రెడ్డిబోయిన నాగేశ్వరరావు, కారంగుల సతీష్, వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తలసీమియా మెగా రక్తదాన శిబిరం

*కోదాడ రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త*

కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదినం సందర్భంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మదర్ థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమె ్మల్యే మల్లయ్యయాదవ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ సమాజాన్ని చైతన్యపర్చడమే కాకుండా సమాజ సేవలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఎంతో భవి ష్యత్ ఉన్న చిన్నారులు తలసీమియా వ్యాధితో భాదపడుతూ చికిత్సకు రక్తం అందక ఎంతో మంది కన్నుమూసు ్తన్నారని వారిని ఆదుకునేందుకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ చేపట్టిన రక్తదాన శిబిరం మహోన్నతమైనదన్నారు. కోదాడ జర్నలిస్టులను ఏకతాటిపై నడిపిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచుతూ సమాజ శ్రేయస్సు కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న అంజన్‌గౌడ్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో అంజన్‌గౌడ్ పాల్గొని కేక్



కట్ చేశారు. అనంతరం ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ఆధ వ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాష్, టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య, హరికిషన్, కొత్తపల్లి సురేష్, సోమపంగు గణేష్, వంగవీటి శ్రీనివాసరావు, పూర్ణచందర్‌రావు, వెంకట్ నారాయణ, పిడమర్తి గాంధీ, మాతంగి సురేష్, కోట రాంబాబు, సైదులు, నాగరాజు, సురేష్, శ్రీకాంత్, గోపాల్, నజీర్, మహిముద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను ఆరాధించడం శతాబ్దాల ఆనవాయితీ

*కోదాడ రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త*

గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల ఆచారాల్లో ప్రధానమైన అంశమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ గుడిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుండి గ్రామదేవతలు ప్రజలను, పశుపక్ష్యాదులను, పాడి పంటలను మహమ్మారి నుండి కాపాడుతాయని గొప్పగా



విశ ్వసిస్తారని తెలిపారు. ముత్యాలమ్మ తల్లి దయతో పాడి పంటలు కలగాలని, పశుపక్ష్యాదులు, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామాలను సుభిక్షంగా ఉండేటట్లు గ్రామ దేవతలు కాపాడుతారనే నమ్మకంతో గ్రామ పొలిమేరలో గ్రామ దేవతలను నాటి సమాజం ఏర్పాటు చేసుకున్నారని ఆ విశ్వాసంతోనే నేడు సమాజం సుఖసంతోషాలతో ఉందన్నారు. నాటి కాలంలో మశూచి, కుష్టు వ్యాధులు ఇతర భయంకరమైన చర్మసంబంధ వ్యాధులతో జనం చనిపోతుంటే ప్రజలు స్థానిక అమ్మవారిని మొక్కడంతో వ్యాధులు అంతరించిపోయి ప్రజలు ఆరోగ్యాలతో ఉన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం కెసిఆర్ గ్రామ దేవతల ఉత్స వాలకు పెద్దపీట వేశారన్నారు. స్థానికంగా ఉన్న ఆలయాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశారన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సామూహిక వేడుకలతో సమస్యలు దూరం

*కోదాడ టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త*

సమస్యలను మర్చిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఆగస్టు నెలలో జరుపుకునే పుట్టిన రోజు వేడుకలను సామూహికంగా సంఘ కార్యాలయంలో వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని, ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం పుట్టిన రోజు



జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వై. లక్ష్మీనర్స య్య, జిల్లా సెక్రటరీ విద్యాసాగర్‌రావు, బొల్లు రాంబాబు, హమీద్‌ఖాన్, చిగురుపాటి వరప్రసాద్‌రావు, ఎం. వెంకటేశ్వర రావు, శోభారాణి, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అక్కిరాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

*నడిగూడెం, ఆగస్టు 27 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధుల్లో బోనాలను ఎత్తుకుని ఊరేగింపు చేపట్టారు. అనంతరం ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాల సందర్భంగా ముత్యాలమ్మ గుడిని ఆకర్షణీయంగా అలంకరించారు. పెద్ద ఎత్తున జనంలో బోనాల పండుగలో పాల్గొని ముత్యాలమ్మ దేవత కృపకు పాత్రులయ్యారు.



## ఖాళీ పోస్టులన్నింటికి నోటిఫికేషన్ ఇవ్వాలి

*నడిగూడెం, ఆగస్టు 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటికి నోటిఫికేషన్ ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. ప్రభుత్వం కేవలం 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఏడెమినిది సంవత్స రాల తరువాత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తున్నందున ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తేనే బిఇడి పూర్తి చేసిన వారికి న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 13500 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. గురుకులాల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఖాళీ పోస్టుల న్నింటికి నోటిఫికేషన్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై హైద్రాబాద్‌లో విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. అరెస్టులను ఖండించారు.

కోదాడ వార్త



## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

*నడిగూడెం, ఆగస్టు 27 ప్రభాతవార్త*



మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివంధి చంద్రయ్య మృతి చెందడంతో ఆదివారం జరిగిన దశదినకర్మలో కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీకి కార్యకర్తలు, నాయకులే మూలస్తంభాలన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఏపూరి సుధీర్, ముస్కు శ్రీనివాసరెడ్డి, ఆవుదొడ్డి ధనమూర్తి, రవి, వీరబాబు, నరేష్, శ్రీరామ్, మహేష్, వంశీ, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుండే శాస్త్రీయ అవగాహణను పెంపొందించుకోవాలి

*మునగాల, ఆగస్టు 27 ప్రభాతవార్త*

విద్యార్థులు చిన్ననాటి ను ండే శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని నూ ్య ప్రజ్ఞ హైస్కూల్‌లో చంద్రయాన్ -3 విజయోత్స వ వేడుకల్లో భాగంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మాయలు, మంత్రాలు ఉండవని, గారడి వారు చేసే మ్యాజిక్కులను బాబాలు చేసే ట్రిక్కులను కూడా సైన్స్ ప్రయోగంలోని భాగాలేనన్నారు. వాటిని కూడా ప్రయోగాలుగానే భావించాలని, మహిమలు కావని ఆయన పేర్కొన్నారు. చంద్రయాన్ -3 భారతీయ శాస్త్రజ్ఞు ్ఞల ప్రతిభా పాటవాలేనని ఈ సందర్భంగా మన భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిన వారికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. అ ంతకు ముందు మదర్ థెరిస్సా జయంతి సందర ్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి, పాఠశాల చైర్మన్ పుష్పలత, ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయులు సైదులు, ఆంజనేయులు, జనార్ధన్, బద్రి, అశ ్వని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగవు

*అనంతగిరి, ఆగస్టు 27 ప్రభాతవార్త*

కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌పై కొంత మంది బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవలేని వ్యక్తులను సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా, ఎంపిపి, జడ్పీటీసిలుగా చేసి రాజకీయ భిక్ష పెట్టిన ఘనత మల్లయ్య యాదవ్ దన్నారు. ఈ విషయమై బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకుని ముఖ్యమంత్రి కెసిఆర్ మల్లయ్య యాదవ్‌ను బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించినందున మల్లయ్య యాదవ్ గెలుపుకై కృషి చేయాలన్నారు. లేని పక్షంలో అలాంటి వారికి నియోజకవర్గ ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.

## 30 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలి

*మునగాల, ఆగస్టు 27 ప్రభాతవార్త*

ఓపెన్ టెన్త్, ఇంటర్ చదివి గతంలో ఫెయిలైన అభ్యాసకులు ఈ నెల 30వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. సీతారామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించిన అభ్యాసకులు రశీదును పాఠశాల కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు అభ్యాసకులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*

పేద మధ్యతరగతి జీవితాలను గడుపుతున్న ఆర్యవైశ్యులు పెద్ద పెద్ద మాల్స్ కార్పోరేట్ సంస్థల కారణంగా నలిగి పోతూ దుర్భరమైన జీవితాలను గడపవలసి వస్తుందని, ప్రభుత్వం వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిస్తూ ఈ నెల 29న నిర్వహించనున్న ఆర్యవైశ్య సంగాల సమాఖ్య ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని, 29వ తేదీన వాసవీ భవన్ నుండి నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొని అనంతర ం కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించేందుకు ఆర్యవైశ్యులంతా కదలి రావాలని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

## కొబ్బరికాయలు అమ్ముకునే హక్కుల వేలం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో చెర్వుగట్టు ఆర్చి వద్ద ఒక సంవత్స రకాలం పాటు కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు కొరకు నెల 28న గ్రామపంచాయితీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్,గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎస్.శంకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల వారు మరిన్ని వివరాలకు గ్రామపంచాయితీ కార్యాలయంలో సంప్రదించాలని వారు కోరారు.

## సీలింగ్ భూముల సమస్యలు పరిష్కరించాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*

సీలింగ్ భూముల బాధితులు తమ సమస్యల పరిష్కారానికి నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలుసుకుని తమ సమస్యలను పరిష్కరించాలని కోరనున్నామని, సీలింగ్ భూముల బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పరిష్కారానికి మార్గం చేపమని కోరనున్నందున బాధితులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల సీలింగ్ భూముల బాధితులు తమ బాధ్యతగా భావించి తరలి రావాలని కోరుకున్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

*ఆలేరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:*



ఆలేరు రెవెన్యూ డివిజన్ త్వరలో ఏర్పాటు చేయాలని మాజీ అఖిలపత్ర కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్స రాల క్రితం స్థానిక ఎమ్మెల్యే సునీతా మహేందర్‌రెడ్డి స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి రెవెన్యూ డివిజన్ నోటిఫికేషన్ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ ఎండి సలీం, బాంబే రవి, చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, సముద్రాల సత్యం, సముద్రాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

*మోతె, ఆగస్టు 27, ప్రభాతవార్త:*



అక్రమంగా తరలిస్తున్న 6 కేజీల 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి జుడిషియల్ కస్టడీకి పంపించినట్లు స్థానిక ఎస్ఐ డేగల వెంకటేశ్వర్లు తెలిపారు. విశ్వసనీయ సమాచార మేరకు మండల పరిధిలోని మామిళ్లగూడెం టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి తరలిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన భలియా జూర్, బీహార్ రాష్ట్రానికి చెందిన రాజన్‌యాదవ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# గ్రూపు తగాదాలకు స్వస్తి పలకాలి

*గుర్రంపోడ్, ఆగస్టు 27, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల పరిధిలో గల ప్రతి ఒక్క కార్యకర్త ఎమ్మెల్యే నోముల భగత్ గెలుపు కోసం కృషి చేయాలని ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. గుర్రంపోడ్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జధనుంజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ నిర్మాత కెసిఆర్, వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్, బడుగు బలహీన వర్గాల జ్యోతి, యంగ్ డైనమిక్ లీడర్ నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్‌కి రెండోసారి అసెంబ్లీ టికెట్ ఇచ్చిన సందర్భంగా గత మూడు రోజుల నుండి గుర్రంపోడ్ మండలంలో జరుగుతున్న వ్యతిరేక ప్రచారాల గురించి మండలంలోని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఎవరు ఎలాంటి అపోహలు నమ్మ వద్దు. ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గంలో అన్ని సమీకరణాలు చూసి సర్వేలు చేసి అన్ని సర్వేలలో నోముల భగత్‌కుమార్‌కి అనుకూలంగా సర్వేలు రావడంతో టికెట్ భగత్‌కి అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మీకు ఏమైన సమస్యలు ఉంటే అధిషా నంతో మాట్లాడి జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌తో మాట్లాడి బేధాబి ప్రాయాలు లేకుండా సమస్యలు పరిష్కరించుకొని అందరం కలిసికట్టుగా గ్రూపులను పక్కనపెట్టి గుర్రంపోడ్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కుమార్‌ని మండలంలో అత్యధిక మెజార్టీతో 5 నుండి 10వేల మెజార్టీతో గెలిపించ ుకొని మండలంను మరింత అభివృద్ధి చేసు కుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, ఎంపిటిసిలు పురం హేమలత వేణు, గట్టుపల్లి శేఖర్‌రెడ్డి, పదిరి శ్రీకాంత్, వలిశెట్టి చంద్రకళ మల్లయ్య, సర్పంచులు వడిత్య నాగరాజు నాయక్, చాడచక్రవర్తి, జక్కల భాస్కర్, కేసని యాదగిరి రెడ్డి, కమల్ల నరసింహ, బాల్రెడ్డి, బొమ్ముబాల మల్లయ్య, బద్రి యాదయ్య, మర్రి సైదులు, పద్మ వెంకటేశ్వర్లు, బచ్చనబోయిన రేణుక శ్రీను, చంద్రమౌళి, మామిడి అశోక్, అయితరాజు యాదయ్య, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్ర శేఖర్‌రావు, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్ కుమార్, ప్రచార కార్యదర్శి నల్లబెట్టి పరుషోత్తం సంయుక్త కార్యదర్శి పోలే చక్రవర్తి, జిల్లా సీనియర్ నాయకులు పోలేని ముత్యాలు, రాష్ట్ర నాయకులు దైద శ్రీనివాస్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, తరి వెంకటయ్య, భాషాపాక యాదయ్య, కమల రాములు, రేపాక పుల్లయ్య, మాజీ ఎంపిటిసిలు సంజీవరెడ్డి, కేసాని వెంకట్‌రెడ్డి, రొంటి మల్లయ్య, రిటైర్డ్ ఉద్యోగులు సంఘం మండల అధ్యక్షులు దాసరి యాదయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు తేలుకుంట్ల కురుమారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగరాల శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజు, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు ఏలుకొండ నగేష్, సోషల్ మీడియా మర్ల రమేష్, టివైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగుశంకర్, మండల యువ నాయకుడు ఆవుల కృష్ణ, శివర్ల శ్రీను, మేకల అమరేందర్‌రెడ్డి, పగిళ్ళ రమేష్, కూర బాలరాజు, మేడి లింగయ్య, టేకులపల్లి నరహరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

### ...ప్రభు చౌహాన్

*చింతపల్లి,27ఆగష్టు,ప్రభాతవార్త:*



దేవరకొండ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ,కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి బూత్‌లో ఎండగడతూ ప్రజలకు తెలియజేయాలని కర్ణాటక మాజి మంత్రి ,ప్రస్తుత హౌరాబాద్ ఎమ్మెల్యే ప్రభు చౌహాన్ అన్నారు. బిజెపి నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం కార్యవర్గ సమా వేశం మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్య క్రమానికి ప్రభుచౌహాన్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ నిరంకుశపాలనకు చరమగీతం పాడాలన్నారు. మండలంలో ప్రతి బూత్‌లో కార్యకర్తలు బూత్ కమిటిలతో పటిష్ట పరుచుకుని ప్రతి బూత్‌లోకూడా భారతీయ జనతాపార్టీ జెండా ఎగుర వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎటి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమౌని రాములు, కళ్యాణ్ నాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ, పోలెపల్లి రాంనగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి, కుర్మపల్లి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత,బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు మహేష్‌గౌడ్; కట్ట సైదులు జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్‌రెడ్డి ,సముద్రాల నగేష్, దేవరకొండ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ జల్దా బాస్కర్ , సందుపట్లా రాజేష్ సాగర్, గొట్టే పర్వతాలు, గొడ్డేటి మధు, బొడ్డు ఆంజనేయులు, గాదరి జంగయ్య, చింతపల్లి మండల సీని యర్ నాయకులు ,వివిద మోర్చాల పదాధికారులు, శక్తి కేంద్రాల ఇన్చార్జి లు, బూత్ కమిటి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*



తెలంగాణ రా ష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పధకాలకు, అదే విధంగా ఆయన అండతో నియెాజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గ , మండల అభివృద్ధికి తాము కూడా భాగస్వాములమవుతామంటూ వివిధ పార్టీల నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఉత్సా హంగా ముందుకు వస్తున్నారు.ఆదివారం మండలంలోని మాంద్ర గ్రామానికి చెందిన వివిధ పార్టీల ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే సమసక్షంలో నార్కట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్‌లో చేరారు.ముఖ్యమంత్రి అండతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పధంఒల ముందుకు నడిపిస్తానని అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు మేడి శంకర్, వివిధ కుల సంఘాల అధ్యక్షుడు దొండ నర్సింహ్మా, ఇంజమూరి రామలింగం, కుమ్మరికుంట్ల యాదయ్య, గురిజ శ్రీకాంత్, మేడి నరేష్, మేడి రవి, నూనె శంకర్, ఇతర పార్టీల నుండి 50 మంది కార్యకర్తలు ఉన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ మృతి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*



యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం అస్సోని గూడెంకు చెందిన కంచర్ల ధనమ్మ (37) వృత్తిరిత్యా కూలి పి చేసుకుంటూ జవనం సాగిస్తున్న మహిళ ఈ నెల 8న తప్పిపోయి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి సమీపంలో తెలియని కారణాల వల్ల పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం కామినేనికి తరలించి మెరుగైన వైద్య సేవలకు హైద్రాబాదు ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుఝామున మృతి చెందినట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.మతురాలి కూతురు కంచర్ల తులసి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచి ఇతర సౌకర్యాలు కల్పించాలి

**- దశలవారీగా పోరాటానికి సిద్ధం కండి**

**- తుమ్మల వీరారెడ్డి**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 27 ప్రభాతవార్త*



అంగన్వాడి ఉదో ్యగులకు వేతనాలు పెంచి ఇతర సౌకర్యాల కల్పనకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై దశలవారీ పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచా ్చరు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్‌లో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగుల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా మార్చి 1నుండి 3వరకు మూడు రోజులపాటు సమ్మె, జూన్ నెలలో జీపుజాత, కలెక్టరేట్ల ముట్టడి, పాద యాత్రల ద్వారా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆగస్ట్ 5న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని ఉద్యోగులు నిర్ణయించగా రాష్ర ్టంలో ఇతర సంఘాలను కలుపుకొని సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆగస్ట్ 18న ఐసిడిఎస్ మ ంత్రి సత్యవతి రాథోడ్ కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. ఈ సమా వేశంలో రిటైరె ్మంట్ బెనిఫిట్ టీచర్‌కు రూ.6లక్షలు, ఆయాకు రూ.3లక్షలు, కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని కోరగా ప్రభుత ్వం తరపున టీచర్‌కు రూ.2లక్షలు, ఆయాకు రూ.1లక్ష, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని, ముఖ్యమంత్రితో చర్చించి వేతనాలు పెంచుతామని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతామని హామీ ఇచ్చారని వీటితోపాటు అంగన్వాడి ఉద్యోగులు ఎవరైనా చనిపోతే వారికుటుంబంలో ఒకరికి ఉదో ్యగం ఇస్తామని, ఆన్‌లైన్ ఒకటే యాప్ ఉంచుతామని, మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇస్తామని, మే నెలలో ఎండాకాలం సెలవులు, మానిటరీ మెట ీరియల్స్ 4 సప్లయ్ చేస్తామని మంత్రి తెలిపారు. ప్రకటించిన రిటైర్మెంట్ బెనిఫిట్ తగ్గించి టీచర్‌కు రూ.లక్ష, ఆయాకు రూ.50వేలు ఇస్తా మనడం సరి కాదనా ్నరు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడి ఉదో ్యగుల డిమాండ్ ్స 22 కోరికల పత్రాన్ని మంత్రికి ఇవ్వగా కేవలం 5కోరికలు మాత్రమే ఒప్పుకొని సర్క్యులర్ జారీ చేశారని వేతనాలు, పీఆర్సీ, టిఏ డిఏల బకాయిల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వ లేదని వీరారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిశెట్టి నాగ మణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి బి.పార్వతి, జిల్లా ఆఫీస్ బేరర్స్ మన్నెమ్మ, మంజుల, రత్నమ్మ,ప్రమీల, రాదా భాయి చంద్రమ్మ, సుభాషిని పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిళ్లను వెంటనే విడుదల చేయాలి

**- పెండింగ్‌లో ఉన్నక్లెయిమ్స్‌ను సత్వరమే పరిష్కరించాలి**

**- నేడు లేబర్ ఆఫీస్ ముందు ధర్నా**

**- చిన్నపాక లక్ష్మినారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 27 ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వం 2022లో భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని తెలంగాణ బిల్ ్డంగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నపాక లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణ కమిటి సమావేశం దొడ్డి కొమరయ్యభవన్‌లో సలివోజు సైదాచారి అధ్యక్ష తన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటార్ సైకిళ్ల ఇస్తామని ప్రకటించి నేటికి సంవత్స రం కావస్తున్నా ఒక్క మోటార్ సైకిల్ కూడాఇవ ్వకపోవడం కార్మికుల పట్ల వారి కపట ప్రేమకు, చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. మోటార్ సైకిల్ వస్తుందనే ఆశపడిన కార్మికునికి అడియాసే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మోటార్ సైకిల్ పంపిణీకి సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదాలు,సహజ మరణాలు, పెళ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర అనేక నష్టపరిహారాలు పెండింగ్‌లో ఉనా ్నయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. కొత్తగా తీసుకు వచ్చిన థంబ్ సిస్టమ్ వలన కార్మికులు పని చేసే చేతి వేళ్లపై గీతలు అరిగిపోయి థంబ్‌లు రాకపోవడం వలన అనేక ఇ బ ్బ ం ద ు ల ు పడుతున్నారని ప్రభు త ్వం ఆలోచించి ఐరిస్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని రావా లన్నారు. ఈనెల 28న సోమవారం జిల్లా లేబర్ అధికారి కార్యాలయం ముందు జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు ్రనిచ్చారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత ్యయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శి అద్దంకి నర్సి ంహ, ఉపాధ్యక్షులు బోడఇస్తారి, ఎండి.సుల్తాన్, సీత వెంకటయ్య, మీసాల శంకర్, బైరోజు ఆంజనేయులు, కావునపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,27ఆగష్టు,ప్రభాతవార్త:*



వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ,దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం పట్టణంలోని 12వ వార్డులో జిమ్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాయామం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని,ప్రతి రోజు వ్యాయామం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహత్ అలీ, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌టివి, స్థానిక కౌన్సి లర్ ఇలియస్, ముడవత్ జయప్రకాష్ నారాయణ, పొన్నబోయిన సైదులు, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బొడ్డుపల్లి గోపాల్ గౌడ్, శ్రీధర్ గౌడ్,తౌఫిక్‌ఖాద్రి, ఇలియస్ పటేల్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు జమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

*వేములపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పల్లా వెంకన్న ఆధ్వర్యంలో శెట్టిపాలెం గ్రామంలో రైతులు సాగు చేసి ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సాగర్ ఎడమకాల్వలో నీరురాక భూగర్భజలాలు అడుగంటి బోర్లు పోయక సక్రమంగా విద్యుత్ అందించకపోవడంతో గ్రామానికి చెందిన పెదమాం నరసమ్మ సాగుచేసిన పొలం మొత్తం నీరు లేక ఎండిపోయిందన్నారు. తక్షణమే ప్రభుత్వం సాగర్ ఎడమకాల్వకు నీరు విడుదల చేసి పొలాలకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డిసిఐసి ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, శెట్టిపాలెం పిఎసిఎస్ డైరెక్టర్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దైదగిరి నాయకులు మాతంగి చంటి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బొంత పుల్లయ్య, వెంకన్న, కంచర్ల వెంకట్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు

*వేములపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పాల్వాయి జానయ్య మాతృమూర్తి పాల్వాయి వెంకటమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. మృతురాలి దశదినకర్మకు అవసరమైన కిరాణ సామాగ్రిని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) వేములపల్లి మాజీ సర్పంచ్ రేగట్టి రవీందర్ రెడ్డి 25కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, మిర్యాలగూడ నియోజకవర్గం ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు నాగవెల్లి కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు దైదగిరి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హాజీ, గ్రామశాఖ అధ్యక్షులు పుట్టల (పెద్ద) వెంకన్న, మండల యూత్ నాయకులు మాతంగి చంటి, మండల కాంగ్రెస్ నాయకులు నార్లకంటి సుధాకర్, పగడాల వెంకన్న, షేక్ మహ్మద్, పాల్వాయి సుందర్, పాల్వాయి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కొనసాగుతున్న వలసలు

**ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు**

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,27ఆగష్టు,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఎపల్లి మండలం అక్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి మాద సునీత గోవర్ధన్‌తోపాటు పలువురు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిద గ్రామాలలోని వివిద పార్టీలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారురర. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగానలో ప్రతి గ్రామం ఆదర్శమని అన్నారు. రైతుబంధు,రైతుబీమా, ఉచిత విద్యుత్, వంటి విప్లవాత్మక పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. అంతేకాకుండా ఎన్నో అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెలుగూరి వల్లపురెడ్డి ,వైస్ ఎంపిపి అర్వపల్లి నరసింహ,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, అక్కంపల్లి కలుసాని శ్రీనివాస్‌రెడ్డి, మాద సుదాకర్, మాజి మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, మేకల ఇద్దయ్య, ఉప సర్పంచ్ వెంకటయ్య,తదితరలు పాల్గొన్నారు.




# పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి: సీఐటియు

*చిట్యాల రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త*

ఏళ్ల తరబడి గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన పంచాయితీ వర్కర్ల యూనియన్ జెండా పండుగలో భాగంగా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆదివారం గ్రామపంచాయితీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఆ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పాలకులు మారినా పంచాయితీ కార్మికులు సమస్యలు మాత్రం తీరడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 9500 వేతనం ఇస్తూ వెట్టిచాకిరీ చేయించడం జరుగుతుందన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రభుత్వం ఇచ్చే వేతనాలు సరిపడక ప్రతి నెలా అప్పులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీల్లో పనిచేస్తుంది ఎక్కువ శాతం దళితులేనని, వారు ప్రజారోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. గ్రామ పంచాయితీలకు అవార్డులు వచ్చినా కారి ్మకులకు మాత్రం ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు.



కార్మికులందరికీ రూ. 19 వేలు కనీస వేతనం అమలు చేయాలని, భీమా సౌకర్యం కల్పించి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి సాంబయ్య, నాతి వెంకటరామయ్య, యూనియన్ నాయకులు మహంకాళి బాలమ్మ, వలిగొండ లింగయ్య, ఆరూరి మల్లేశం, మహంకాళి మల్లమ్మ, గణేష్, యాదయ్య, శంకరయ్య, రమణ, మల్లయ్య, జంగమ్మ, స్వరూప, లలిత, స్వప్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల, ఆగస్టు 27 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని సంతోష్‌నగర్ కాలనీకి చెందిన నేతాజి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సిరిబోయిన కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎడ్ల శ్రీశైలం, సాగర్ల మహేష్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు రాము, కార్యదర్శులుగా కడారి వెంకన్న, నారగోని శ్రీను, కోశాధికారిగా రాధారపు గిరి, గౌరవ సలహాదారులుగా గుండెబోయిన శ్రీను, కొత్తపల్లి నరసింహ, ఒరుగంటి వెంకన్న, జంగిలి సైదులు, కొల్లోజు శ్రీకాంత్, సలహాదారులుగా కొత్తపల్లి నవీన్, నారగోని మల్లేష్, నామని శ్రీను, నల్ల మహేష్, శ్రీశైలం, కంబాలపల్లి శ్రీశైలం, కంబాలపల్లి సత్యనారాయణ, ఎడ్ల మురళి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు

*నకిరేకల్,ఆగస్టు 27 ప్రభాతవార్త :*





నకిరేకల్‌లోని మూసీరోడ్డులో శాంతినగర్‌లో వెలిసిన ముదిరాజ్‌ల కుల దైవం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మూల విరాట్‌కు అభిషేకాలు, అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం పట్టణంలో డిజె, శివసత్తువలు, కోళాట ప్రదర్శనలతో మహిళలు, భక్తులు ర్యాలీగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో కమిటి ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

*చిట్యాల, ఆగస్టు 27 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేశారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలో పాండవ ముదిరాజ్ మత్స్య కార్మిక సంఘ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, జమీరుద్దీన్, జిట్టాచం ద్రకాంత్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘ భాద్యులు పాల్గొన్నారు.

## పాలెంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు కరపత్రాల అందజేత

*నకిరేకల్,ఆగస్టు 27 ప్రభాతవార్త :*



నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు కరపత్రాలను ఆదివారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ఇంటింటికి తిరుగుతూ తిరుగతూ అందజేశారు. ఈ కార్యక్రమంలో చింత పున్నయ్య, కొరె రామకృష్ణ, మాచర్ల శేఖర్, కల్లెపల్లి ఇస్తారి, కల్లెపల్లి వెంకన్న, గోవర్ధన్, యాదగిరి, బాగ్యరాజు, రామచంద్రు, లింగయ్య, తేజ, ప్రసాద్, శివ, బాలమ్మ, వెంకటమ్మ, అనసూర్యమ్మ తదితరులు ఉన్నారు.

## రుణాలపై అవగాహ కల్పించడం హర్షనీయం

*నకిరేకల్,ఆగస్టు 27 ప్రభాతవార్త :*



రైతులకు, మహిళా సంఘాలకు, విద్యార్థులకు, స్వతహాగా వ్యాపారం చేసుకునే వారికి బ్యాంకు నుంచి ఇచ్చే రుణాలపై గ్రామానికి వచ్చి అవగాహన కల్పించడం హర్షనీయమని చందుపట్ల గ్రామ ఎంపిటిసి ఇమడపాక లక్ష్మి వెంకన్న అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాలు, రైతులు తదితరులు ఉన్నారు.

## వర్షాలు కురవాలని వేడుకుంటూ జలాభిషేకాలు

*చిట్యాల రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త*


గత కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో వరుణ దేవుడు కరుణించి వానాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటూ ఆదివారం చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని మహిళలు గ్రామ దేవతకు జలాబి.షేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బిందెలలో నీటితో ఆ గ్రామంలోని బుగ్గ నరసింహస్వామి, ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ, బొడ్రాయి, లక్ష్మీదేవమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మతల్లి ఆలయాల్లోని ధ్వజస్తంభాల చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణలు చేసి ఆలయాలలోని దేవతామూర్తుల విగ్రహాలకు, ధ్వజస్తంభాలకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీటి బిందెలను మధ్యలో ఉంచివర్షాలు కురవాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ మహిళలు ఆడిపాడారు.



## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*

శ్రావణ మాసం సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో యాదవుల బోనాల మహోత్సవాల సందర్భంగా ఆయా దేవాలయాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్, రాంమల్లేష్, కన్నెబోయిన సైదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఓటరు నమోదు క్యాంపెయిన్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

*నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త*



ఓటరు నమోదు మరియు మార్పులు చేర్పుల స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా ఏర్పాటు మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లు 141,142,143,144,145,146,147,148 లను సందర్శించి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత కేశవ్.ఫారం 6,8 లకు సంబందించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.ఓటర్ల నమోదు కార్యక్రమాని ్ని నియమ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

# ప్రతి కార్యకర్త బిజెపి చేసిన అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లాలి

- తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతోంది: ఎమ్మెల్యే అతుల్‌గార్గ్



**మిర్యాలగూడ రూరల్, అగస్టు 27 ప్రభాతవార్త :** బిజెపిలో కుటుంబ పాలన,రాచకరపు పొకడలు ఉండవని, చాయ్ అమ్మే వ్యక్తి కూడా ప్రధాని అయ్యే అవకాశం బిజెపి పార్టీకే సొంతామని మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి పాలక్, గజియాబాద్ ఎమ్మెల్యే అతుల్‌గార్గ్ అన్నారు. అదివారం పట్టణంలోని బృందావన్‌గార్డ్స్‌లో ఏర్పాటు చేసిన శాసనసభ ప్రవాస్ యోజన సమావేశంలో అయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుటుంబ పార్టీ కాదని, దేశ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పార్టీ అని తెలిపారు. తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. అధిష్టానం తనను మిర్యాలగూడ నియోజకవర్గ పరిశీలకుడిగా పంపిందని,గత ఏనిమిది రోజులుగా పలు గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ బలాబలాలు, కార్యకర్తల, నాయకుల పనితీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక తయారు చేసి అధిష్టానానికి అందజేయనున్నట్లు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు అన్ని కెసిఅర్ కుటుంబానికే దక్కాయని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి కోసం బిజెపి సర్కార్ పలు పథకాల ద్వారా వేల కోట్ల నిధులను అందజేసినప్పటికీ కెసిఅర్ సర్కార్ మాత్రం తామే ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సరైంది కాదన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో వివరించారు. ప్రతి కార్యకర్తల బిజెపి చేసిన అభివృద్ధిని గడపగడపకు తీసుకపోవాలని కోరారు. బిజెపి జెండా ఎగురవేసేందుకు ప్రజలు అదరిచి ఓటేసి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి సాధినేని శ్రీనివాస్‌రావు, దొండపాటి వెంకట్‌రెడ్డి, సత్యప్రసాద్, రేపాల పురుషోత్తంరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, హన్మంతరెడ్డి, సరిత, అశోక్‌రెడ్డి, బంటు గిరి, చల్లా సీతారాంరెడ్డి, జానకిరెడ్డి, చిలుకూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక చిక్కుల్లో చిక్కిన బక్క రైతులు

- జమకు నోచుకోకుండానే తిరిగి వెళ్తున్న కోట్లాది రూపాయలు
- ఆందోళనకు గురవుతున్న అన్నదాతలు
- అందని ద్రాక్షల మారుతున్న రుణమాఫీ నిధులు



**గుండాల, ప్రభాతవార్త :** సాంకేతిక చిక్కుల్లో బక్క చిక్కిన రైతులు చిక్కి రుణమాఫీ నిధుల సాయం పొందకుండా కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతుల సేవింగ్ ఖాతాల్లో జమ చేస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. ప్రస్తుతం రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతులు అప్పు ఖాతాల్లో నేరుగా జమ చేసేలా నిబంధనలు ఉండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. గతంలో పంట రుణాలు పొంది ప్రభుత్వం నిర్దేశించిన రుణమాఫీ జాబితాలో పేర్లు ఉండి తమ కుటుంబాల నిమిత్తం పంట రుణాలు చెల్లించిన రైతుల ఖాతాలో తిరిగి రుణమాఫీ నిధులు జమ చేయడం జరుగుతుందని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆచరణలో మాత్రం బ్యాంకుల్లో పంట రుణాలు పొంది ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో పేర్ల ఉండి కుటుంబ అవసరాల నిమిత్తం సదరు పంటలు రుణాలను తిరిగి బ్యాంకులో చెల్లించి పటదారు పాసు పుస్తకాలను తీసుకున్నారు. ఇలా పంట రుణాలు చెల్లించిన ఏ ఒక్క రైతుకు రుణమాఫీ నిధులు తిరిగి చెల్లించిన దాఖలాలు లేవు. గడిచిన ఐదేళ్ళలో రుణమాఫీ జాబితాలో పేర్లు ఉన్న అనేక మంది రైతులు క్రాప్ట్ లోన్‌లను రెన్యువల్ చేసుకున్నారు. ఇలా తరుచూ అప్పు ఖాతాలు మారినందున అనేక మంది రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు జమకు నోచుకోకుండానే ట్రెజరీకి కోట్లాది రూపాయలు తిరిగి వెళ్తున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో కోకొల్లాలుగా ఉన్నారు. వాస్తవంగా 2018 డిశంబర్ 11 లోపు ఒక లక్ష రూపాయల పంట రుణాలు పొందిన రైతుల అప్పు ఖాతా వివరాలు ప్రభుత్వానికి నివేదికల రూపంలో బ్యాంకర్లు పంపించారు. ఇలా ప్రభుత్వానికి నివేదికలు పంపించే సందర్భంలో ఒక అప్పు కాతాలు ప్రస్తుతం బ్యాంకులో రైతులు కొనసాగిస్తున్న అప్పు ఖాతాలో మరోలా ఉండడంతో అనేక గందరగోళ పరిస్థితులకు దారి తీస్తున్నాయి. గుండాల మండలం కేంద్రంలో ఎస్‌బీఐ బ్రాంచ్ నుండి సుమారు 1100 మంది రైతులు రుణమాఫీ జాబితాలో ఉండి సుమారుగా రూ.6.50 కోట్ల నిధులు రుణమాఫీ కింద ప్రయోజనం పొందాల్సి ఉంది. అప్పుల ఖాతాలు మారడం, పంట రుణాలు పొందిన సందర్భంలో ఉన్న ఖాతాలు క్లోజ్ కావడం, పైగా అప్పు పొందిన ఖాతాలు జమకు నోచుకోకుండా కోట్లాది రూపాయల తిరిగి ట్రెజరీకి వెళుతుండడంతో ప్రభుత్వం నుండి సాయం పొందుదాం అనుకున్న కర్షకులకు తీవ్ర నిరాశే ఎదురవుతుంది. ఒక గుండాల ఎస్‌బీహెచ్ నుండి సుమారు 350 నుండి సుమారుగా 350 మంది రైతులకు సంబంధించిన రెండు కోట్ల 92 లక్షల నిధులు రైతుల అప్పు ఖాతాలు క్లోజ్ చేసినందున తిరిగి ట్రెజరీకి వెళ్ళినట్లు తెలుస్తుంది. దశల వారీగా రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు చట్టసభల్లో ప్రకటించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా నాలుగు విడతల్లో రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కరోనా వైరస్ నేపథ్యంలో నిధులు లేమీ ఏర్పడడంతో రుణమాఫీ నిధులకు కొంత జాప్యం ఏర్పడిన మాట వాస్తవమేనని ప్రభుత్వ వర్గాలు స్పష్టంగా పేర్కొంటున్నారు. మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏకకాలంలో రూ.1లక్ష లోపు పంట రుణాలు పొందిన రైతుల జాబితాల మేరకు ఆగస్టు 3న రుణమాఫీ నిధులను విడుదల చేసింది. 2018 డిసెంబర్ 11 లోపు పంట రుణాలు పొందిన రైతులు తిరిగి చెల్లించకపోవడంతో ప్రభుత్వం ప్రతి సీజన్‌లో పెట్టుబడి సాయం కోసం విడుదల చేసే రైతు బంధు నిధులను సైతం రైతులు తిరిగి పొందకుండా సదరు బ్యాంకర్లు ఖాతాలను ఫ్రీజింగ్‌లో పెట్టి పంట రుణాలను దారి మల్లించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలా రైతులు పొందిన పంట రుణాలకు సరిపోయే నగదు వరకు ఖాతాలను ఫ్రీజ్ చేసిన బ్యాంకులు కనీసం రైతులకు సమాచారం ఇచ్చిన దాఖలాలు సైతం లేవు. కాగా వ్యవసాయ రైతాంగానికి చేయూతనివ్వాలనే బృహత్కర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ఖజానాలో నిధులు లేమీ కొట్టుమిట్టాడుతున్న ఇచ్చిన మాట నిలబెట్టుకుని వ్యవసాయ రైతాంగానికి చేయూతనివ్వాలనే ఆకాంక్షతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు తక్షణమే రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు నిధులను బ్యాంకర్ల వారీగా విడుదల చేసింది. ఇదిలా ఉంటే డిసెంబర్ 11,2018 లోపు రూ.1లక్ష పంట రుణాలు పొంది తిరిగి చెల్లించని రైతుల ఖాతాల్లో లక్ష రూపాయల రుణమాఫీ నిధులను జమ చేస్తున్నట్లు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. మూతబడిన ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.1లక్షలోపు రుణమాఫీ డబ్బులు జమైె సాంకేతికపర చిక్కులతో నేరుగా రైతులకు చేరట్లేదు. కొందరికి మూతబడిన ఖాతాల్లో డబ్బులు జమైె నిధులు తిరిగి వెళ్ళిపోతుండగా ఇంకొందరికి డబ్బులొచ్చినట్లు సందేశాలొచ్చినా ఖాతాల్లో జమకావట్లేదు. కొందరికి ఒకటి కంటే .. ఎక్కువ ఖాతాల్లో బకాయిలున్నాయని, మరికొందరివి ఫ్రీజ్ అయ్యాయని, ఇలా బ్యాంకర్లు అనేక కారణాలు చెబుతున్నారు. కొన్ని బ్యాంకులు మాఫీ డబ్బులు పాతబకాయిల కింద జమ చేసుకుని మిగిలిన డబ్బులే చేతికిస్తున్నారు. 2018 నాటికి రూ.1లక్ష లోపు పంట రుణం ఉన్న కొందరికి మాఫీ అమలు కాలేదు. సరైన అవగాహన, సమాచారం లేక అన్నదాతలు గందరగోళానికి గురవుతున్నారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో శుక్రవారం సాయంత్రానికి 39,186 మంది రైతులకు గాను రూ.202.43కోట్లు రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులను జమ చేయడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో మాదిరిగానే రుణమాఫీ నిధులను పంట రునాలు పొందిన రైతుల సేవింగ్ ఖాతాలో జమ చేసి తరహాలోనే జమ చేసి అన్నదాతలను అక్కున చేర్చుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## 5089 పోస్టులతో కాదు 13,500 పోస్టులతో డీఎస్‌సీ ప్రకటన చేయాలి

**వలిగొండ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5089 పోస్టులతో కాదు 13,500 పోస్టులతో డీఎస్‌సీ ప్రకటన చేయాలని, నిరుద్యోగ స్వామినాద్ ఎంఎస్‌సీ బీఈడీ ఆవేదన వెల్లిబుచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. లక్షల మంది నిరుద్యోగుల సంవత్స రాల తరబడి డీఎస్‌సీ కోసం అప్పులు చేసి కోచింగ్ తీసుకుంటున్నారు. ప్రభుత్వం మాత్రం 5089 పోస్టుల భర్తికి ప్రకటన జారీ చేయడం జరిగింది. అసెంబీన సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ 13,500 పోస్టులు డీఎస్‌సీ ద్వారా భర్తీ చేస్తామని చెప్పి, 5089తో సరిపెటుకున్నారు. డీఈడీ, బీఈడీ అభ్యర్ధులు ప్రభుత్వం మీద తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ పునరాలోచన చేసి 13,500 పోస్టుల బర్తికి ప్రకటన జాఈర చేయాలని అన్నారు. అధికారంలోకి రావడానికి నిరుద్యోగ యువత ఎంతో పోరాటం చేశారని అన్నారు.




## ఘనంగా భక్తిశ్రద్ధలతో శ్రావణమాసం బోనాల పండుగ



**తుంగతుర్తి 27 ప్రభాతవార్త:** శ్రావణమాసం పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఇంద్రపెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మేకలు, కోళ్ల నైవేద్యం ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. గ్రామంలోని మహిళలు సామూహికంగా ముత్యాలమ్మ తల్లి గుడి వరకు డప్పుల దరువులతో మహిళల పూనకాల మధ్య బోనాల ఊరేగింపుతో పెద్ద ఎత్తున తరలి వచ్చి తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండగాని వీరస్వామి, ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, సొసైటీ డైరెక్టర్ పులుగుల యాకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పద్మ నాగయ్య, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు రచ్చ నవీన్, మహిళ కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, వివిధ పార్టీల నాయకులు తునికి సాయిలు, హరీష్ యాదవ్, నర్స య్య, అంజయ్య, వెంకన్న, దామోదర్, ప్రవీణ్‌కుమార్, మురళి, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

- కర్ణాటక ఎమ్మెల్సీ నవీన్



**త్రిపురారం,27ఆగష్టు,ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని నరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి ,సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కర్ణాటక ఎమ్మెల్సీ నవీన్‌జి అన్నారు. మండంలోని పెద్దదేవులపల్లి గ్రామంలోని సంతోష్‌గుప్తా నివాసంలో ఆదివారం జరిగిన బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా పటిష్టపరుస్తూ ,రాష్ట ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలలో కేంద్రనిధలు ఉన్నాయనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు కంకణాల నివేదితరెడ్డి, డాక్టర్ పానుగోతు రవికుమార్ నాయక్, జిల్లా నాయకులు కిలారి సైదులుయాదవ్, మండల నాయకులు గోపి, మేదరి సైదులు, జ్యోతి,శ్రీనివాస్‌రెడ్డి బిజెవైఎం నాయకులు గోవర్ధన్, శక్తి కేంద్ర ఇన్చార్జ్‌లు రమేష్,లోకేష్,జానయ్య, దశరథ్, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతికర్రలు పంపిణీ

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** మండలంలోని పుల్లాయగూడెం గ్రామంలో ఆరుట్ల కమలదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి వృద్ధులకు ఆసరగా ఆరుట్ల ఫౌండేషన్ నుంచి చేతికర్రలు పంపిణీ చేసి ఈ ప్రాంతానికి ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి ఎన్నో సేవలు చేశారు. సాయిద పోరాటంలో పుల్లయగూడెం ఊరు ఒక పోరాట కేంద్రంగా ఏర్పాటు చేసుకొని భూమికోసం, భుక్తి కోసం, ఎట్టి చాకిరి విముక్తి కోసం, పుల్లయ్య గూడెం గ్రామస్తులు, ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలను కలుపుకొని పోరాటలు చేసారని, ఈ పుల్లాయగూడెం గ్రామంలో గడపగడపకు ఇంటిఇంటికి సాయుధ పోరాటం చరిత్ర ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు బత్తిని యాదగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాలు, చెక్క వెంకటేష్, గ్రామశాఖ సిపిఐ నాయకులు ఎదుళ్ల సత్తమ్మ, పెసరు లక్ష్మి, అంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు బండారు సోమిరెడ్డి, బండారు రగు, మాలి మన్సు ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చింతపల్లి, 27ఆగష్టు, ప్రభాతవార్త:**
మన ఊరు మన ప్రభుత్వం పథకాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం చింతపల్లి మండలం సాయిరెడ్డి గూడెం గ్రామంలో రూ.80లక్షల అభివృద్ధి పనులకు దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ శంకుస్థాపన ,ప్రారంభోత్స వాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు.ప్రతి నెల పల్లె ప్రగతికింద నిధులు మంజూరు చేస్తుననన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యంఅని అన్నారు.రైతుబంధు ,రైతుభీమా 24గంటల ఉచిత విద్యుత్ దేశానికి ఆదర్శం అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచినీలు అందిస్తుందని, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడినడ, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ కేశగోని రవీందర్‌గౌడ్, ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ప్రెసిడెంట్ గోపిడి కృష్ణారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జినినరేందర్‌రావు, మండల పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండెకార్ అశోక్ , దళిత బంధు జిల్లా సభ్యులు మాస బాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయకల్; మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు గండేటి వెంకటయ్య, చింతకుంట్ల విజయ్, రాటకొండ నరేంద్రప్రసాద్, కుంభం శ్రీశైలంగౌడ్, వాంకుడావత్ బాల్ సింగ్, బిచ్చనాయక్, కేతావత్ జగన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

## కర్ణాటక మాజి మంత్రి ,ఎమ్మెల్యే ప్రభు చౌహాన్




**దేవరకొండ, 27ఆగష్టు, ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం అని కర్ణాటక మాజి మంత్రి ,ఎమ్మెల్యే ప్రభు చౌహాన్ అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా గత 8 రోజులుగా నియోజకవర్గ పరిశీలకుడుగా విచ్చేసిన ఆయన అన్ని మండలాలు పర్యటించి ఆదివారం పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కెసిఆర్ మోసపూరిత హామీలు నమ్మవద్దరని, బిఆర్ఎస్ అవినీతి అరాచకాలు పెరిగిపోయాయన్నారు. ప్రజలు ఆ పార్టీపట్ల విసిగిపోయి ఉన్నారన్నారు. ప్రధాని మోది అమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలు ప్రజలకు వివరించాలనిన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను , కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ప్రధాన కార్యదర్శి రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, కళ్యాణ్ నాయక్,పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జల్దా బాస్కర్ , సోమిరెడ్డి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి దంపతులకు ఘనస్వాగతం :

## మార్కెట్ కమిటీ డైరెక్టర్



**ఆలేరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ సహకార సంఘాల ప్రవేశాలను దిగ్విజయంగా పూర్తి చేసుకొని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ రాష్ట్ర అపెక్స్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దంపతులకు రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రమంలో ఆలేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, కర్రే అశోక్, బింగి గణేష్, ప్రశాంత్, ఎండి ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడాలి : తహసీల్దార్ ప్రమీల



**త్రిపురారం, 27ఆగష్టు, ప్రభాతవార్త:**
అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావడంతోపాటు ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని బూత్‌స్థాయి అధికారులను తహసీల్దార్ గాజుల ప్రమీల ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు ఈ నెల 26,27న అన్ని పోలింగ్ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు ప్రచార శిభిరాలను ఆమె పరిశీలించారు. అందులోభాగంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు బెజ్జికల్, మర్రిగూడెం,మాటూర్, రాగడప తదితర గ్రామాలలో ఆమె పర్యటించి స్థానిక బూత్‌స్థాయి అధికారులనుండి ఓటరు నమోదు సవరణలు, మార్పుల ధరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు విధిగా ప్రతి ఇంటికి వెళ్లి 1అక్టోబర్ 2023 వరకు 15ఏళ్లు నిండిన వారితో పాటు అర్హులైన వయోజనులందరినుండి ఓటరు నమోదుకు ధరఖాస్తులు స్వీకరించడంతోపాటు, కుటుంబ సభ్యులందరి ఓట్లన్నీ ఒకే బూత్‌లో ఉండేలా చూడాలన్నారు. ఈ శిభిరాల ద్వారా ఫారం 6,7,8 నుండి సుమారు వంద ధరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. సూపర్వైజర్‌లకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి బూత్ స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ ఉండాలన్నారు. ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బిఆర్ఎస్‌లో చేరిక



**నల్లగొండటౌన్ ఆగస్ట్ 27 ప్రభాతవార్త**
నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో ఆదివారం పట్టణంలోని విటి కాలనీ క్యాంప్ కార్యాలయంలో నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామానికి చెందిన 200మందికి పైగా మేకల అశోక్‌రెడ్డి, బోయ నాగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల వారికి గులాబి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సబ్బండ వర్గాలు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలతో లబ్ది పొందుతున్నారని అన్నారు. రైతులు ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బందు, రూ.లక్ష రుణమాఫీతో లబ్ది పొందుతునా న్నరని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో అందరు అభివృద్ధి ఫలాలు అందుకుంటూ దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించిందని, అందుకే ప్రజలందరు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారందరు కూడా బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు దేవ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, మండలపార్టీ కార్యదర్శి బడుపుల శంకర్, స్థానిక సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి, రంగారెడ్డినగర్ సర్పంచ్ మామిళ్ల సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు సాదిక్ వలి, ఎం.లింగస్వామి పాల్గొన్నారు.

# అసరా పెన్షన్ మంజూరు చేసి కుటుంబాలను అదుకోవాలి : మల్లు గౌతమ్‌రెడ్డి

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 27 ప్రభాతవార్త**
వితంతువులకు కనీసం అసరా పెన్షన్ అయినా మంజూరు చేయాలని సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. అదివారం స్థానికంగా అయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు భర్త చనిపోతే అ కుటుంబం, తల్లిదండ్రులు, పిల్లలు వీదిన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కనీసం అసరా పెన్షన్ అయినా అదుకుంటుందనుకుంటే మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే వితంతువులకు పెన్షన్ మంజూరు అయితే అ కుటుంబానికి ఎంతో అసర ఉంటుందని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వితంతు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి నుండి దరఖాస్తు చేసుకున్న వెంటనే పెన్షన్ మంజూరు చేయాలన్నారు.

# కుమ్మరి శాలివాహన సమస్యల పరిష్కారానికి కృసి చేస్తా:

## –జిల్లా అధ్యక్షులు సలికంటి రాములు

**మిర్యాలగూడ రూరల్, 27 ప్రభాతవార్త**
కుమ్మరి శాలివాహన సమస్యల పరిస్కారానికి తనవంతు కృషి చేస్తానని సంఘం జిల్లా అధ్యక్షుడు సలికంటి రాములు అన్నారు. అదివారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులుగా చలికంటి రాములు, ఉపాధ్యక్షులు మల్లికంటి రేణుబాబు, మిర్యాలగూడ పట్టణ శాలివాహన నూతన కమిటిని ఎన్నుకున్నారు. మిర్యాలగూడ పట్టణ నూతన అధ్యక్షునిగా జమ్మిశెట్టి వేణుగోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మన కులంలోని పేద ప్రజల సమస్యలను పరిశీలించి సదరు పెద్దల దృష్టితీసుకెళ్లి అ సమస్యలను పరిష్కరించడాని తనవంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మల్లిఖార్జునరావు, మలికంటి కృష్ణ, ఉపేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్

## దేవరకొండ ఎంఎల్ఎ రవీంద్ర కుమార్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త**
గిరిజనుల సాంప్రదాయానికి తీజ్ పండుగ ప్రతీక అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రనాయక్ కుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండలం గుడితండా గ్రామంలో ఎంఎల్ఎ రవీంద్రకుమార్ తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తీజ్ పండుగ సంబురాలను రాష్ట్ర ంలోని అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామాలు, తండాలలో గిరిజనులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. తమకు మంచి వరుడిని ప్రసాదించమని దేవుడిని వేడుకుంటూ పెళ్లీడుకు వచ్చిన యువతులు 9రోజుల పాటు నవధాన్యాలకు పూజలు చేయడం తీజ్ ప్రత్యేకత అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేనావత్ అంజలిరాంబాబు, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నేనావత్ రాంబాబు, ఎంపిటిసి నేనావత్ రజిత, నేనావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ మధు, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షా సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

తుంగతుర్తి 27 ప్రభాతవార్త



మండల కేంద్రం నుంచి ఖమ్మంలో బిజెపి పార్టీ తలపెట్టిన రైతు గోస-బిజెపి భరోసా అమిత్ షా బహిరంగ సభకు ఆదివారం బిజెపి పార్టీ శ్రేణులు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కెసిఆర్‌కు త్వరలో జరిగే ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీంద్రరావు, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, లింగయ్య, నరేష్, వెంకన్న, రవి, పొడేటి సాయికృష్ణ, నవీన్, నరేష్, నాగరాజు, సాయికృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం తరలివెళ్లిన బిజెపి నాయకులు

తిరుమలగిరి 27 ప్రభాతవార్త



బిజెపి తలపెట్టిన రైతు గోస-బిజెపి భరోసా ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు బిజెపి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్న భారీ బహిరంగ సభకు తిరుమలగిరి మండలం నుండి బిజెపి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చిర్రబోయిన హనుమంతు మాట్లాడుతూ బిజెపి సర్కారు అందిస్తున్న అభివృద్ధి ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఆదివారం జరిగే బహిరంగ సభ ద్వారా రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ సోమయ్య, సుభాష్‌రెడ్డి, మల్లయ్య, సోమయ్య, బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నర్సింగ్ యాదగిరిగౌడ్

త్రిపురారం,27ఆగష్టు,ప్రభాతవార్త:



త్రిపురారం మండల బిజెపి అధ్యక్షులు నర్సింగ్ యాదగిరిగౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి , ధనావత్ బాస్కర్‌నాయక్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల అమరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్‌నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో నర్సింగ్ యాదవ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని , అందరి సహకారంతో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త



స్థానిక శబరినగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. దేవాలయ అధ్యక్షులుగా బెలిదె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా భూపతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎలుగూరి రాంబాబు, కోశాధికారిగా బచ్చు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మారం వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా బూర్ల మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా పోలా రాధాకృష్ణ, పాల్వాయి రవీందర్, మిర్యాల సంపత్‌కుమార్, జటంగి రవి, క్రమశిక్షణ ఇంటర్నల్ ఆడిట్ కమిటీగా మట్టపల్లి రాధాకృష్ణ, ఒరుగంటి సూర్యనారాయణ, శ్రీపాద భాస్కరాచారిలను ఎన్నుకున్నారు.

## ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక పవిత్రోత్సవములు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవరు ్తల వేణుగోపాలాచార్యులు పవిత్రోత్సవముల వైభవాన్ని భక్తులకు తెలిపారు. స్వామి వారికి జరిగే ఆరాధనలు ఉత్సవ లోపములను నివారించుటకై పవిత్రోత్సవములు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి 108 కలశములతో పంచామృతాలతో తిరుమంజనస్నపనం నిర్వహించారు. తదనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు అలంకరించారు.



భక్తులకు పవిత్ర మాలలు శేషమాలలు ధరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన అనంతరం తదియారాధన అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీహరి ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, రామానుజచార్యులు, వికాస తరంగిణి, ఆండాల్ గోష్టి భక ్త బృందం, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, దంతాల నాగరాజు, చీకూరి శ్రీనివాస్, గవ్వ వనజ, జ్ఞానకుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులందరికి పెన్షన్ మంజూరు



## చేయాలి: మారం శ్రీనివాస్

మిర్యాలగూడ రూరల్, అగస్టు 27 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్‌లు కోరారు. అదివారం హైద్రాబాద్‌లోని ఇందిరాగాంధీ వద్ద జరిగిన రాష్ట్రమహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు గుర్తింపు లేకపోవడం శోచనీయమన్నారు. అన్ని వర్గాలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి

## పండ్ల బండ్ల వ్యాపారులకు ఉచితంగా లక్ష రూపాయలు రుణం ఇవ్వాలి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త

పట్టణంలో ఉన్న వందలాది పండ్ల వ్యాపారులకు లక్ష రూపాయలు ఉచిత రుణం మంజూరు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన పండ్ల బండ్ల వ్యాపారుల సంఘం పట్టణ మహాసభ పొలగాని పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండ్ల బండ్ల చిరు వ్యాపారులు ఉదయం నుండి రాత్రి వరకు నిలబడి ఎండకు, వానకు తడిసి వ్యాపారం రోజంతా చేస్తే వచ్చే మూడు, నాలుగు వందలకు కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. షాపు యజమానులు, పోలీసులు పెట్టే ఇబ్బందులు అనేకం ఉన్నాయని ఆయన ఆరోపించారు. తోపుడు బండ్లు ఉచితంగా ఇవ్వాలని, పండ్లు అమ్మే అడ్డాలు కేటాయించాలని, పోలీసులు



వేధింపులు ఆపాలని, పండ్ల బండ్ల ముందు ట్రాక్టర్లలో, ఆటోలలో పండ్లు పెట్టి అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి స్థలం, గృహలక్ష్మి పథకం అమలు చేయాలని, అర్హులైన వారికి ఆసరా ఫించన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు శీలం శ్రీనివాస్, శ్రామిక మహిళ కన్వీనర్ యాక లక్ష్మి, కాశీం, సురేష్, పాపమ్మ, పెంటునాయక్, భాగ్యమ్మ, రఫీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం


మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో హరివిద్యాలయం హైస్కూల్‌కు చెందిన 2003-2004 ఎస్ఎస్‌సీ బ్యాచ్ వారు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారి ప్రస్తుత స్థాయిలు, బాగోగులను ఒకరినొకరు తెలుపుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, మదన్మోహన్, నర్సయ్య, చిట్టిబాబు, పూర్వ విద్యార్థులు మురారి శెట్టి అనిల్, సంతు, అశోక్, వెంకన్న, గౌరు వెంకన్న, ఉప్పలేష్, నాగరాజు, మల్లేష్, జగన్, రవీందర్, శేఖర్, బాబ, ప్రసాద్, గణేష్, హరిప్రసాద్, సుధాకర్, ధనలక్ష్మి, మమత, యాకమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మోటకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రాయకుంటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మతల్లి దేవాలయంలో బోనాల పండుగ వేడుకలలో భాగంగా ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమ్మని సుబ్రహ్మాణ్యం, ఆత్మకూరు పీఏసీఎస్ గంధమల్ల జహంగీర్, రేగు శ్రీనివాస్, రఘునాథరాజు, ఏదుల్ల సురేందర్‌రెడ్డి, పైళ్ళ విట్టల్‌రెడ్డి, తండా పాండు రంగయ్య, వంగపల్లి మహేందర్, బోయిని ఝాన్సీ, రేగు చంద్రశేఖర్, గిరిబోయిన మల్కాయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరే రామ నామ జపంతో రాజాపేటలో ఏకాదశి నగర సంకీర్తన

## -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం





రాజాపేట ప్రభాతవార్త:

ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఆదివారం ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందు నుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వరనంయలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తనం నిర్వహించడం జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, కూనూరు బిక్షపతి, ఉప్పల మనీష్, బెజుగం శ్రీనివాసులు, పెంట వెంకటేశం, డాక్టర్ బోగ జ్ఞానేందర్, నాల్ల శేఖర్, పొన్న సంతోష్, బెజుగం శ్రీనివాసులు, అడేపు శేఖర్, కుమావత్ నిహారిక, ఉప్పల రమేష్, పబ్బోజు రాధమ్మ తదితరులు ఉన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంటక రామకృష్ణ ప్రసాద్ శర్మ తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. మూలమూర్తులకు దాత బెజుగం సత్యనారాయణ అన్నపూర్ణ దంపతులు వారి కుటుంబ సభ్యులు పూలమాలల అలంకరణ చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్రసాద వితరణ సత్యనారాయణ చేతుల మీదుగా జరిగింది. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సోమవారం రాత్రి 7 గంటలకు హరే రామ నామ జప భజన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

# పిట్టలగూడెం గ్రామ ప్రజలను అన్ని విధాల ఆదుకుంటాం


మోటకొండూర్, ప్రభాతవార్త :



పిట్టలగూడ గ్రామ ప్రజలను అన్ని విదాల ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆఏలరు నియోజకవర్గ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని చాడ గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టగూడెం గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఈ పిట్టలగూడెంను స్థానిక ఎమ్మెల్యే గాలికి వదిలేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు, రూ.6లక్షలతో పక్క ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పిట్టలగూడెం గ్రామానికి విద్యుత్ సౌకర్యం కూడా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తన సొంత ఖర్చుతో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా రూ.500లకు గ్యాస్ సిలింగర్ ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం పట్టలగూడెం గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్య ఆర్థిక సహాకారంతో యెల్లంల సంజీవరెడ్డి వాటర్ క్యాన్‌ల పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని చాడ, కాటపల్లి, అరేగూడెం, మండలంలోని వివిద గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం, చాడ శశిధర్‌రెడ్డి, ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, బచ్చ రాములు, వనమా శ్రీధర్, గోపాల్, మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గౌతమ్‌రాజు, అనంతుల నవీన్‌రెడ్డి, బుగ్గ శ్రీనివాస్, బజ్జురి లవన్, ఏకు సంతోష్‌రెడ్డి, గ్రామప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ స్థంబాల లైటింగ్‌ను ప్రారంభించిన సర్పంచ్ కల్లూరి


తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో గ్రామంలో పోచమ్మ కాలనీలో విద్యుత్ స్తంభాల లైటింగ్‌ను గ్రామసర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి ఏర్పాటు చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాసరెడ్డి, కర్రె కరుణాకర్, కొండపాక పాపయ్య, చంద్రమౌళి, నారా నరసింహులు, మహేష్, నరేష్, పల్లెపాటి కర్ణాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మయ సమ్మేళనం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికి మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 -1993 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్థానిక జేఎస్ గార్డెన్ అండ్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమేవశం నిర్వహించారు. సుమారు 30 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరించపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తీర్మాణాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా తమ వయస్సును సైతం పక్కన పెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, తుమ్మల శ్రీకాంత్‌రెడ్డి బండారు సత్యనారాయణ, లోడి మధు, పాశం అనంతరెడ్డి, నాతి భిక్షపతి, మామిడి ఇంద్రారెడ్డి, ఖలీమొద్దీన్, పంజాల శ్రీను, కోట్టెకోల శ్రీను, వాకిటి వెంకట్‌రెడ్డి, లోడి వెంకటేశ్వర్లు, వరికుప్పల మల్లేష్, అబ్బాస్, వెంకట్ రమణ, లక్ష్మీనారాయణ, కిష్టయ్య, గాయత్రి, కృష్ణవేణి, పద్మావతి, సంగీత,పద్మ, సరిత, శారద, సక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అర్హతలగల ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి: ఆర్ఐ రమేష్

రాజాపేట ప్రభాతవార్త:




18 సంవత్సరాలు నిండి అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని రాజాపేట ఆర్ఐ రమేష్ తెలిపారు. ఆదివారం రాజాపేటలోని బూత్‌లో బిఎల్ఓల కిట్టును ఆయన అందజేశారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సంబంధిత పత్రాల జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలని, సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమంలో భాగంగ బూత్ లెవల్ అధికారులకు బిఎల్ఓ కిట్టును రాజాపేట ఆర్ఐ రమేష్ అందజేసి అనంతరం ఆయన బిఎల్ఓలతో మాట్లాడారు.

# అంత్యక్రియ ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన వైస్ ఎంపీపీ

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని సంగం గ్రామానికి చెందిన దుబ్బ నరసింహ అనారోగ్యంతో శనివారం మృతి చెందగా ఆదివారం నిర్వహిస్తున్న అంత్యక్రియ ఖర్చులకు బాతరాజు ఉమాబాల నరసింహ రూ.5వేలు ఆర్థిక సమాయం అందించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి బాలరాజు, నకరికంటి బాలయ్య, దుబ్బ రవి, గంగాపురం వెంకటేశం, కొమిరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని సాంగీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల నందు జనరలన; బీసీ, ఎస్సీ కేటగిరీలలో పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్నాయని, ఆసక్తి కలిగిన విద్యార్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఒక జత జిరాక్స్ కాపీలతో ఈనెల 28న సోమవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సీహెచ్.నరసింహచారి తెలిపారు. శనివారం ఆయన విలేకరులకు వివరాలు తెలిపారు.

# ఔదార్యాన్ని చాటి మనోధైర్యాన్నిచ్చిన చిన్ననాటి స్నేహితులు

## -ఆదర్శంగా నిలిచిన ఎస్ఎస్సి 2000 బ్యాచ్ విద్యార్థులు

రాజాపేట ప్రభాతవార్త:

ఉన్నత పాఠశాల స్థాయిలో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు తోటి స్నేమితులకు ఆపదలో బాధలు పంచుకుని మనోధైర్యాన్ని అందిస్తూ ఆదివారం ఆర్థిక సహాయాన్ని చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. రాజాపేట ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి 2000 బ్యాచ్ విద్యార్థులు తలో చేయి వేసి డబ్బును పోగు చేసి తోటి ఇద్దరి స్నేహితులకు ఆపద సమంలో తమ వంతు సాయం అందించారు. రాజాపేటకు చెందిన తోటి స్నేహితుడు బిర్రు శ్యామ్ కుమారుడు ధనుష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బ్యాచ్ తరపున రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రాజాపేటకు చెందిన తోటి మిత్రుడు గట్టు సిద్దేశ్వర్ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కారణంగా వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మానసిక ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సందిలా భాస్కర్ గౌడ్, నంగునూరు రాజేశ్వర్, జన్నపల్లి బాలరాజు రెడ్డి, ఐరేని నరసింహులు, కర్రే స్వామి, ఎర్రబాబు, పొట్టబత్తిని అమరేందర్ పాల్గొన్నారు. 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు తోటి వారి పట్ల చూపిస్తున్న ప్రేమ ఆదరణ ఇతర బ్యాచ్ వారికి ఆదర్శంగా ఉందని, కలిసి చదువుకోవడంతోపాటు జీవితంలో అవసరమైనప్పుడు ఒకరికొకరు తోడుగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించడం గొప్ప విషయమని పలువురు అభినందించారు.

# దొంగ అరెస్టు





## -రూ.7 లక్షల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

## -వివరాలు వెల్లడించిన ఏసీపీ యాదగిరిగుట్ట శివరాంరెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టలోని ఏసీపీ కార్యాలయంలో ఆదవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శివరాంరెడ్డి మాట్లాడుతూ .. ఆదివారం ఉదయం 5.30 గంటలకు రాజాపేటలోని పామికుంట్ల క్రాస్ రోడ్డు వద్ద పోలీసు టీం వాహన తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్స్ఎల్‌పై వచ్చి పోలీసులను చూసి పారిపోవడాన్ని పోలీసులు గమనించి వెంబడించి పట్టుకుని తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న బ్యాగ్‌లో బంగారు, వెండి ఆభరణాలు ఉన్నాయని పోలీసులు వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెప్పడంతో వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించామని అన్నారు. ఈ విచారణలో అవి దొంగతని చేసిన ఆభరణాలుగా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. నిందితుడి బయోడెటాను చెక్ చేయగా యాట రమేష్ అని, కొన్నెపల్లి గ్రామం, బచ్చన్నపేట మండల వాసిగా గుర్తించినట్లు తెలిపారు. ఇతనిపై గతంలో 19 కేసులు ఉన్నాయని, ఇతను తరుచూ 2010 నుండి 2020 వరకు తరుచూ దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుబడుతూ జైలు సైతం వెళ్ళాడని, 2020లో జైలు నుండి విడుదల తరువాత ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌లకు అలవాటు పడి డబ్బులు అవసరం ఉండడంతో మళ్ళీ దొంగతానలకు అలవాటు పడ్డాడని ఈ నేపథ్యంలో 6 దేవాలయాలలోని హుండీలలో నగదును, రాత్రి సమయాల్లో కొందరి ఇండ్లలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని అన్నారు. 10 తులాల బంగారాన్ని అపహరించగా ఆరున్నర తులాల బంగారాన్ని బ్యాంకులో దాచినట్లు తెలిపాడని, మొత్తం వెండి ఒక కేటీ మూడున్నర కేజీలు దొంగలించాడని అన్నారు. 2020 తరువాత మళ్ళీ 13 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని అన్నారు. మొత్తం బంగారం, వెండి విలువ సుమారు రూ.7లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. నిందితుడి వద్ద నుండి నగదు, టీవీఎస్ ఎక్స్ఎల్ బండి, మొబైల్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు తెలియజేశారు.ఈ సమావేశంలో సీఐ సురేందర్‌రెడ్డి, రాజాపేట ఎస్సై సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.






## నేడు యాదగిరిగుట్టలో ఆత్మీయ సమ్మేళనం

### -వడాయిగూడెం చౌరస్తా నుండి స్వామి వారి పాదాల వరకు భారీ బైక్ ర్యాలీ, గిరిప్రదక్షణ

### -భారీగా తరలిరావాలని గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పిలుపు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

2023 సాధారణ అసెంబ్లీఎన్నికల ఆలేరు నియోజకవర్గ అభ్యర్థిగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని ప్రకటించిన తరువాత తొలిసారిగా గుట్టకు వస్తున్న నేపథ్యంలో నేడు (సోమవారం) ఉదయం 10 గంటలకు వడాయిగూడెం చౌరస్తా నుండి స్వామి వారి పాదాల వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించనున్నారు. లక్ష్మీనరసింహాస్వామి వారి పాదాల వద్ద కొబ్బరి కాయలతో మొక్కులు చెల్లించి, గుట్ట చుట్టూ గిరి ప్రదక్షణ చేపట్ట నున్నారు. అనంతరం గుండ్లపల్లి వద్ద గల లక్ష్మీనరసింహా స్వామి ఫంక్షన్ హాల్‌తో ఆలేరు నియోజకవర్గ ఆత్మీయ సమేళ్మనం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, రైతు బంధు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రజల నాలుకలపై నిలిచేది నిజమైన సాహిత్యం

మోత్కూరు ప్రభాతవార్త:

సాహిత్యంలో అనేక ప్రక్రియలు ఉన్నప్పటికి ప్రజల నాలుకలపై నిలిచి ఉండేదే నిజమైన సాహిత్యమని ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఆదివారం మోత్కూర్‌లో ప్రజాభారతి ఆధ్వర్యంలో జరిగిన తెలుగు భాషా శతకం గ్రంధా ఆవిష్కరణ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 11వ శతాబ్దం నుండి నేటి వరకు పద్య సాహిత్యంలో అనేక శతకాలు వచ్చాయని, మల్లేశం లాంటి సహజ కవులు ఇప్పటికీ పద్య సాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడం అభినంద నీయమని అన్నారు. కవులు వైవిద్యమైన ఇతివృత్తాలను ఎంచుకొని కొత్తదనంతో రచనలు చేయాలని సూచించారు. తెలుగు భాషను ఇతివృత్తంగా ఎంచుకొని మల్లేశం శతకం రాయడం గొప్ప విషయమని, తెలుగు బాష పట్ల తనకున్న అభిమానాన్ని తెలియజేస్తుందని అన్నారు. ప్రముఖ కవి నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖధిపతి కృష్ణ కౌండిన్య గ్రంధ సమక్ష చేస్తూ మోత్కూరు సామిత్య వారసత్వం కలిగిన ప్రాంతమని పోతన, సుద్దాల మణుమతు లాంటి గొప్ప సామితీవేత్తలు నడియాడిన నేల అని, వారి సాహిత్య ప్రభావం వల్లనే ఈ ప్రాంతంలో సాహిత్య వాతావరణం వెల్లి విరుస్తుందని అన్నారు. వారి వారసత్వ ప్రభావం ఈ మట్టిలో ఉన్నదని అందుకే మల్లేశం లాంటి సహాజ కవులు రాణిస్తున్నారని అన్నారు. తెలగు భాష తెలుగు పద్యం నిరాదరణకు గురవుతున్న సందర్భంలో మల్లేశం తెలుగు భాషను ఇతివృత్తంగా ఎంచుకొని శతకం రాయడం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సుద్దాల అశోక్ తేజ, కూరెళ్ళ విఠలాచార్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రంధ రచయిత తనకు పద్య సాహిత్యంలో ఓనమాలు దిద్దించిన గురువు రామనాధం సతీమణి శశిరేఖ రామనాధంకి అంకితం ఇచ్చారు. ప్రజాభారితి అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, నల్లగొండ సృజన, సాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనందం, అమ్మ యాది ఫౌండేషన్ అధ్యక్షుడు పెండెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహంకాళి శ్రీబీరప్ప కామరాతి బోనాలు వేడుకలు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్‌పోచంపల్లి మండల పరిధిలోని రేవణపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన అక్క మహంకాళి శ్రీ కామరాతి బీరప్ప స్వామి వారి బోనాలు జాతరను కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డోలు వాయిద్యాలు, పోతురాజుల వేషధారణ నడుమ ఆకట్టుకున్నారు. యువకులు నృత్యాలలో చేస్తూ చూపరులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు రావుల జంగయ్య, నారి పర్వతాలు, మైల మల్లేష్, బాలం మల్లేష్, నారి మల్లేశ్, కుల బాంధవులందరూ పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మర్కుకు శ్రీ యతివర భావానంద భారతి స్వామివారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాధ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాధపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో శ్రావణమాసం ఆదివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రఘునాధపురం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ సంకీర్తన చేయడం జరిగింది. భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో కలిసి అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, బొద్దుల వెంకటేశం, బింగి శివరాజ్, కటకం సంతోష్, చేన్న బాలసిద్ధులు, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, దుదుక బాలాజీ, రేగొండ వెంకటేశం, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, బొడ్డు పాండరి, బల్ల నాగభూషణం, ఆడెపు శివ, చేన్న నరసింహులు, లోక శ్రీనివాస్, సామల రమేష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి క్యాన్‌ల పంపిణీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



కొరటికల్ మదిరే రేలగుంటలో బీర్ల ఫౌండేషన్ ద్వారా మంచినీటి క్యాన్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి నర్సిరెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ, శ్రీశైలం గౌడ్, ఉపసర్పంచ్ చిరబోయిన స్వామి, మాజీ డైరెక్టర్ కందటి దశరథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిల్క్ సెంటర్ చైర్మన్ భవన ఋషి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిసెల నారాయణ, పంజాల పాండు, రేగులకుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధీరత్వానికి ప్రతీక సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి ,27ఆగష్టు,(ప్రభాతవార్త):

తెలంగాణ ఆత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీకగా సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ నిలిచారని సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం సమానత్వం కోసం పాపన్న కృషి చేశారని , ఆయన కృషి చరిత్రలో నిలిచిపోయారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం చింతపల్లి మండలం కుర్మేడ్ ఎక్స్ రోడ్ వద్ద సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్ని వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని గొప్పపోరాటాలు చేశారని ,ఆయన కీర్తిని , గొప్పతనాన్ని చాటేందుకు ప్రతిఏటా జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్,రాష్ట్ర గౌడ సంఘాల జెఏసి చైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్, రాష్ట్ర కల్లుగీత వృత్తిదారుల సంఘం అధ్యక్షులు అయిలి వెంకన్నగౌడ్,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధుఅధ్యక్షులు ఉజ్జయిని విద్యా



సాగర్‌రావు, స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్,ఆండేకార్ అశోక్, చాంద్‌పాషా, దండేటికార్ ప్రసాద్, దండేకార్ మోహన్, మల్లోజు జగన్,బాదేపల్లి పులి రాజ్‌గౌడ్, గౌడసంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్యగౌడ్, కన్వీనర్ పెద్ద జంగయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి పెద్ద మల్లేష్‌గౌడ్, పందుల యాదయ్యగౌడ్, యాదవ్, గౌడ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ..పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

త్రిపురారం,27ఆగష్టు,(ప్రభాతవార్త):

సమాజమే దేవాలయం,మంచి పౌరులే దేవుళ్లుగా భావించే విద్యార్థులను తయారు చేసిన దేవాలయంలాంటి పాఠశాల అభివృద్ధికి అందరం కృషి చేద్దామని పూర్వవిద్యార్థులు ప్రతిన బూనారు.మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల 2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 20ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా, ఆప్యాయంగా పరస్పర యోగక్షేమాలు,కుటుంబ పరిస్థితులపై మాట్లాడు కున్నారు. అనంతరం నాటి ప్రధానోపాధ్యాయులు ప్రస్తుత ఎంఈవో బాలాజి నాయక్ మాట్లాడుతూ గురువులుగా తాము అందించిన క్రమశిక్షణ,సత్ప్రవర్తన విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుని సమాజంలో మంచి స్థాయిలోఉన్న విద్యార్థులను అభినందించారు. మిత్రులందరూ ఇలాంటి కార్య క్రమాల ద్వారా తరచూ కలుసుకుని వారి కుటుంబాలను కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ పాఠశాల,సమాజ అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. అనంతరం గురువులైనా నాటి ప్రధానోపాధ్యాయులు బాలాజీనాయక్,



ఉపాధ్యాయులు ఎల్.వెంకన్న, కర్నాటి శ్రీనివాస్ రావు, ఎం.స్వామిదాస్, సత్యంలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దుర్గయ్య, సత్యనారాయణ, వెంకన్న, మధు,తస్లీమ్, రేణుక, కళ్యాణి, తదితరులు ఉన్నారు.

## తక్షణమే గొర్రెల యూనిట్లను మంజూరు చేయాలి: జీడయ్యయాదవ్

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 27 (ప్రభాతవార్త)



గొర్రెల లబ్ధిదారులు యూనిట్ల కోసం డిడి తీసి గత కొన్ని నెలల నుండి ఎదరు చూస్తున్నారని దామరచర్ల గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులు పగిడి జీడయ్యయాదవ్, గొర్రెలపెంపకందారుల అధ్యక్షులు గడ్డం ముత్తయ్య, చౌకాల యాదగిరియాదవ్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానికంగా పార్టీలకతీతంగా సమావేశమై వారు మాట్లాడుతూ యాదవులు ఆర్థిక అభివృద్ధికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. లబ్ధిదారులు డబ్బులు వడ్డీకి తెచ్చి డిడిలు కట్టి గొర్రెల కోసం ఎదురు చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం యాదవులను పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాన్ని యాదవులందరు వెంటనే గొర్రెల యూనిట్లను మంజూరు చేయాలని, లేనట్లయితే ఆందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో గొర్రెల పెంపకం దారుల సంఘాల అధ్యక్షులు సందీప్‌యాదవ్, అమరయ్యయాదవ్, రాంబాబు యాదవ్, ఎల్లయ్యయాదవ్, నన్నెబోయిన మట్టయ్యయాదవ్, బైకాని వెంకయ్య, నరేష్, రమేష్‌యాదవ్, సైదరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

మోటకొండూర్, (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామపంచాయతీ ఆవరణలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ శిక్షణ కేంద్రం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరుట్ల కమలాదేవి రామచందర్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సుశీలాదేవి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శిక్షణకు పేర్లను నమోదు చేసుకున్న 52 మంది మహిళలకు టైలరింగ్‌కు సంబంధించిన మెలకువలు చెప్పి ( ఒక బ్యాచ్‌కు25 మంది) వీరికి మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురం నర్మద, ఉప సర్పంచ్ క్యాసాగళ్ళ నరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు, చెక్క వెంకటేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ నాయిని రామచందర్‌రెడ్డి, యువ కవి బైరపాక స్వామి, సైరెడ్డి నర్సిరెడ్డి, క్యాసాగల్ల భిక్షపతి, కరుణాకర్, రేగొండ రాంబాబు, శింగనబోయిన మల్లేష్, కొలభువన్, బండి రమేష్, రామల్ల అజయ్, దుర్గ, బత్తుల రాములు, జటంగి రాజు, నగేష్, స్వామి, సందీప్, మహేందర్, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## వైభవంగా శ్రావణ పుత్రకా ఏకాదశి వ్రతాలు

మేళ్ళచెరువు ఆగస్ట్ 27 (ప్రభాతవార్త)

మండలంలోని అన్ని గ్రామాలలో, దేవాలయాలలో, గృహాలలో శ్రావణ ఆదివారం శ్రావణపుత్రదా ఏకాదశి వ్రతాలు, అభిషేకములు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పుత్రదా ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, విశేషపూజలు, అలంకరణలు, హారతులు, గుడిసేవా కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల పరామర్శ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 27 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రామలింగయ్య కోడలు పల్లె సంధ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆదివారం వారి కుటుంబాన్ని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చినవెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాశ్‌లు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ముకుందాపురం గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పగిడి నవీన్,పల్లె భాస్కర్, అశోక్, నిఖిల్, కారింగ్ నాగయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోరెపల్లి రవికుమార్

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 27 (ప్రభాతవార్త)



పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చినవెంకటరెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ ఆదివారం నేరేడుచర్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా సోమారం గ్రామానికి చెందిన దోరేపల్లి రవికుమార్‌ను నియమించి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వచ్చే ఎన్నికలలో హుజూర్‌నగర్ శాసనసభ్యునిగా ఉత్తమ్ కుమార్‌రెడ్డిని 50వేల మెజార్టీతో గెలిపించేందుకు అహర్నిశలు కష్టపడి పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి అజయ్, సోమారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, మచ్చ శ్రీను, బారి సోమయ్య, ఇమానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# దోమ తెరలు,టార్చ్‌లైట్లను వినియోగించుకోవాలి

**... కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు**

**... కోలాంగూడలో 25 నిరుపేద కుటుంబాలకు**

**దోమ తెరలు, టార్చ్‌లైట్ల అందజేత**

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు చేయూతనందించారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని కోలాంగూడ గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని 25 నిరుపేద కుటుంబాలకు కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, రూరల్ ఎస్ సోనియా దోమ తెరలు, టార్చ్‌లైట్లను అంద జేశారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డీఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మారుమూల గ్రామమైన కోలాంగూడ గ్రామంలోని 25 కుటుంబా లకు దోమ తెరలు, టార్చ్‌లైట్లు అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు అందించిన దోమ తెరలు, టార్చ్‌లైట్లను వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలని అన్నారు.



పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్థులు గుడుంబా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోసిని సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సమతా సొసైటి ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్లకు ఆత్మీయ సన్మానం

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

సమతాసొసైటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఉపాధ్యాయులు రౌతు శుభాకర్ కిరణ్ బీబి దంపతుల కుమార్తె రౌతు హిమని, ల్యాబ్ టెక్నిషియన్ డోంగ్రి మల్లయ్య నిర్మల దంపతుల కుమారుడు డోంగ్రి నేహిత్, డిగ్రీ కళాశాల లెక్చరర్ ముంజం రాజేశ్వర్ సరోజ దంపతుల కుమారుడు నీల్ ఆర్మన్‌లు ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో వివిధ కళాశాలల్లో సీటు సాధించిన సందర్భంగా వారికి ఆత్మయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సమతా సొసైటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన వైద్య వృత్తిలో స్థిరపడి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సొసె టి అధ్యక్షులు దుర్గం మోహన్, ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్, సభ్యులు



దుర్గం జనార్ధన్, తిరుపతి, విస్తారు, గజానన్, జయదేవ్ అబ్రహం, రాంచందర్, భగవాన్, దేవాజి, రవికుమార్, సదాశివ్, కేశవ్, కౌన్సిలర్ డోంగ్రి సునిల్, మహిళా సభ్యులు సుమిత్ర బాయి, సంధ్య, సుజాత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో మహాబైక్ ర్యాలీ

*కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహాబైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మహా రాష్ట్రలోని చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా పాల్గొని ప్రారం భించారు. ఈ యొక్క ర్యాలీ పట్టణంలోని సర్‌సిల్క్ చౌరస్తా నుండి మార్కెట్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా ప్రధాన వీదుల గుండా బయల్దేరి పెట్రోల్ పంప్ మీదుగా భారతీయ జనతా పార్టీ ఆఫీసు వరకు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సిర్పూర్ నియోజకవర్గంలో స్థాపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేష్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం ఆసిఫాబాదన మండలంలోని చిరకుంట గ్రామంలో డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌కు సంబంధించిన గోడ ప్రతులను నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై జరిగే ప్రమాదాల నుండి అత్యవర సేవలు పొందడానికి డాడీస్ రోడ్డ వాహన యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. డీడీస్ రోడ్ డెకల్ వెహికల్ సేఫ్టి క్యూ ఆర్ కేవలం 599 జీవితకాలం వాలిడిటి పొందవచ్చన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే యాప్ స్కాన్‌చ ఏస్తే కుటుంబ సభ్యులకు సమాచారం వెళ్లిపోతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ సంస్థ ఆసిఫాబాద్ నిర్వాహకులు మడావి సతీష్, డిస్టిబ్యూటర్స్ లక్ష్మణ్, నగేష్, వెంకటేష్, కాంతారావు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎంపీపీ భూమి పూజ

**జైనూర్ , ప్రభాతవార్త :** మండలంలోని మారుమూల గ్రామీణ పల్లెలో మౌలిక సదుపాయాల కల్పనకు ఆదివారం ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. మండలంలోని జెండగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని లెండిజాల గ్రామలంఠ 3 లక్షల రూపాయల వ్యక్తంతో వంటషెడ్ నిర్మాణంతో పాటు రాయి సెంటర్ భవనం మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడెం లక్ష్మి నహరి , గ్రామ పటేల్ మెస్రం బాదిరావు, దేవారి మెస్రం పాలక్‌రావు, మెస్రం అంబాజిరావు, మెస్రం తానాజీ, అడ విశ్వంబర్, తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ బూతులను పరిశీలించిన ఆర్డీఓ

*సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలోని పోలీంగన బూత్‌లను ఆదివారం రోజున ఆర్డీఓ రాజేశ్వర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారిగా ఓటర్ లిస్టులో ఓటర్ల నమోదును బీఎల్ఓ ద్వారా సరిచేయాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ లలిత, ఆర్ఐలు ముబిన్ హైమత్, జుగాడి రావు, బిఎల్ఓలు వార్డ్ సభ్యులు ఇఫాత్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం వెళ్లే మార్గంలో శ్రావన్‌కుమార్ అనే వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను ఈనెల 7న పొగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా డిటెక్ట్ చేసి ఆదివారం ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో సదరు వ్యక్తికి ఎస్ఐ రమన్‌కుమార్ సెల్‌పోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసినట్లుయితే మొబైల్ ట్రాక్ అవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేయుటకు పోయిన మొబైల్‌లో ఉన్న సిబ్ నంబర్‌తో కొత్త సిమ్ తీసుకొని మరియు ఆ మొబైల్ యొక్క ఐఎంఈఐ నంబర్ తీసుకొని దగ్గరలో ఉన్న మీసేవాకు వెళ్లి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కబనర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు.

# కూలిన ఇల్లు... తప్పిన ప్రమాదం

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



ఆసిఫాబాద్ పట్టణంలోని కంటాకాలనీ ఎడ్ల పుల్లమ్మకు చెందిన ఇల్లు ఆదివారం ఒక్కసారిగా కుప్పకూలిఓయి నేలమట్టం అయింది. ఇంట్లో నివాసం ఉంటున్న పుల్లమ్మ ఆమె మనుమరావు హారికలు ఇంటి బయట పనులు చేస్తుండగా ఒక్కసారిగా పెంకుటిల్లు కూలి నెలమట్టమైంది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఒక వేళ వీరిద్దరూ ఇంట్లో ఉంటే ప్రాణ నష్టం సంభవించేంది. ఇల్లు పూర్తిగా నెలమట్టం కావడంతో ఇంట్లోని గృహపకరణాలు నిత్యవసర సరుకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. నిరుపేదలైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి మాజీ వార్డు సభ్యులు దూడల అశోక్ నిత్యవసరాల సరుకుల కోసం వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# కాంగ్రెస్‌తోనే మునుగోడు అభివృద్ధి సాధ్యం: చలమల

<u>మర్రిగూడ, ఆగస్టు 27 ప్రభాతవార్త</u>



అభివృద్ధిలో వెనుకబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చలమల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నియోజక వర్గ స్థాయిలో ఆయన చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర 12వ రోజు కొనసాగింది. యాత్రలో భాగంగా మండలంలోని చర్లగూడ ముంపు గ్రామమైప నర్సిరెడ్డిగూడెం, శివన్నగూడ, కొట్టాల, ఇందుర్తి, లెంకలపల్లి, కమ్మగూడ, భోజ్యా తండా, భీమ్లాతండాలలో రాత్రి వరకు గడప గడపకు తిరుగుతూ ప్రజల నీరాజనాలను అందు కున్నారు. శివన్నగూడ బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. లెంకలపల్లి గ్రామంలో భారత జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం లెంకలపల్లి గ్రామంలో జనవాహిని నడుమ ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో సీఎం కెసిఆర్ లెంకలపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని ఏమి అభివృద్ధి చేశాడంటూ ప్రశ్నించారు. దత్తత అనే పదానికి అర్థం తెలియకుండా తండ్రి, కొడుకులు తమ వ్యక్తిగత స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధి చేసా_మన్న దత్తత గ్రామాల్లో ఏమి జరిగిందో ప్రజలు గమనించాలన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిన సంఘటనలు కాంగ్రెస్ హయాంలో జరిగినవేనని, టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నాయకులు, మంత్రులు రాష్ట్రంలో దోపిడికి పాల్పడుతున్నారని ఆయన ఆరో పించారు. గత తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ చేయకుండా రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించిన లక్ష రూపాయల రుణ మాఫీ వడ్డీకే సరిపోతుందని, తీసుకున్న అప్పు అలాగే మిగిలిపోతుందని ఈ విషయాన్ని రైతులు గమనించాలన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తానన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హడావిడిలో గృహలక్ష్మి పథకాన్ని ఆర్భాటంగా తీసుకువచ్చి ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారన్నారు. సీఎం కెసిఆర్ ప్రభుత్వ పాలనను అంతం చేసేందుకు ప్రజలంతా కృషి చేయాలన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెం జైపాల్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఎర్నేని అనిత, లెంకలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు మానుపాటి నర్సింహ, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పోరాటాలకు సిద్ధం కావాలి

<u>మర్రిగూడ, ఆగస్టు 27 ప్రభాతవార్త</u>




ప్రధానమంత్రి మోదీ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి ఢిల్లీ వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని తిరుగండ్లపల్లి గ్రామంలో నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ప్రాణాలొడ్డి సాగించిన ఆందోళనలతో దిగివచ్చిన ప్రధాన మంత్రి మోదీ రైతులకు క్షమాపణలు చెప్పి ఒప్పుకున్న డిమాండ్లను నేటికీ అమలు జరగకపోవడంతో దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగంలో ఆందోళన వాతావరణం నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను, రైతు నల్ల చట్టాలను, కార్మిక చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతుకు రైతుబంధు, రైతుభీమా వర్తింపజేయాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, కాగు వెంకటయ్య, చలం నరసింహ, సొప్పరి హనుమంతు, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, కంచుకట్ల రాములు, పోలే అంజమ్మ, మాడుగుల పద్మ, జిల్లా అమృత, కలకొండ సుజాత, చెల్లం పెద్ద లక్ష్మమ్మ, చిన్న లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వట్టి జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులను ఎత్తివేయాలి

**..... యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల ఆశోక్**


<u>చండూరు,27ఆగష్టు,ప్రభాతవార్త:</u>



డిసిఎంఎస్ చైర్మన్ వట్టి జానయ్య యాదవ్‌పై కక్ష పూరితంగా పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని చండూరు మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టడాన్ని యాదవ సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత 10సంవత్సరాలనుండి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దగ్గర ఉన్నప్పుడు లేని కేసులు ఆయనను వ్యతిరేకించి బయటకు వచ్చిన తరువాత ఒకే రోజు 70కేసులను నమోదు చేయడం బాధాకరం అన్నారు. జానయ్యకు బిసి,ఎస్టీ,ఎస్సీలలో ఉన్న ఆధరణను చూసి ఓటమి భయంతోనే కేసులు పెట్టిస్తున్నారని అన్నారు.దీనిని యాదవ సోదరులంతా తీవ్రంగా ఖడిస్తున్నామని ,ఈ కేసులన్నిటినీ వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిఎడల సూర్యాపేట నియోజకవర్గానికి యాదవ సోదరులందరూ వచ్చి జగదీశ్వర్‌రెడ్డి ఓటమికి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చండూరు మండల యాదవ సంఘం ఉపాధ్యక్షులు చొప్పరి రాజుయాదవ్, చొప్పరి లింగయ్య,గుండాల మహేష్, శ్రీశైలం, మనోహర్, చొప్పరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చీరిక కమలమ్మ మరణం సిపిఎంకు తీరనిలోటు

<u>చౌటుప్పల్, ఆగస్టు 27 ప్రభాతవార్త</u>



చీరిక కమలమ్మ(85) మరణం సిపిఎం ప్రజా సంఘాలకు తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డిలు అన్నారు. పంతంగి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ చీరిక సంజీవ రెడ్డి మాతృమూర్తి కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం నిర్వహించిన అంత్యక్రియల్లో వారు పాల్గొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కందాల రంగారెడ్డికి ప్రధాన అనుచరులుగా ఉంటూ కమలమ్మ కుటుంబం ప్రజా సంఘాల ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరమార్శించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, నాయకులు చీరిక అలివేలు, బోయ యాదయ్య, అంతటి అశోక్, బత్తుల దాసు, ఎండి.పాషా, ఎర్ర ఊషయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.




## క్రీడా సామాగ్రి పంపిణీ

<u>మర్రిగూడ, ఆగస్టు 27 ప్రభాతవార్త</u>



మండల పరిధిలోని ఇందుర్తి - మేటిచందాపురం గ్రామంలోని యువకులకు గ్రామ సర్పంచ్ జంగిలి ప్రసన్న రవికుమార్ వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నారు. క్రీడాకారులు క్రీడా సామాగ్రిని వినియోగించుకుని నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

<u>కనగల్, ఆగస్టు 27 ప్రభాతవార్త</u>

మండల పరిధిలోని శాబ్దులాపురం గ్రామానికి చెందిన దండు శ్రీను కుమార్తె నవ్య గత మూడు రోజుల క్రితం అదృశ్యమైనట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. భాదితుడు శ్రీను తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 25వ తేదీన ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయిన దివ్య నేటికీ ఇంటికి తిరిగా రాలేదన్నారు. బంధువులు, మిత్రుల వద్ద ఆచూకీ కోసం గాలించినా ఎలాంటి ఫలితం లేదన్నారు. శ్రీను ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎంపిపి సుధాకర్‌గౌడ్ సమక్షంలో సొంత గూటికి చేరిక

<u>బీబీనగర్, ఆగస్టు 27 ప్రభాతవార్త</u>



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన రొంపి బాలచందర్, పాండాల బాల్‌శెట్టిలు ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు బొర్ర సంతోష రమేష్‌ల సమక్షంలో ఆదివారం తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, దేవస్థాన కమిటీ చైర్మన్ కోట్ల పెంటేష్, వార్డు సభ్యులు యర్కల సత్య నారాయణ, రంగోళ మంజుల జంగయ్య, దేవస్థాన కమిటీ డైరెక్టర్లు బండ అశోక్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

<u>చౌటుప్పల్, ఆగస్టు 27 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామానికి చెందిన పలువురు బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజవకర్గ ఇంచార్జీ చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహా, నాయకులు నల్లెంకి వెంకటేశం, పెద్దగోని రమేస్, శేఖర్, ఊదరి నర్సింహా, ఊదరి మహేష్‌లు ఉండగా, చేరిన వారిలో గంగాపురం వెంకటేశం, రాసల వెంకటేశం, చీకూరి వెంకటేశం , చీకూరి రాజు, నందగిరి శివ, నుకల చంద్రశేఖర్, శివాజీ తదితలరులున్నారు.

# మినీ అంగన్వాడి టీచర్లను గుర్తించిన ఘనత సిఎం కెసిఆర్‌ది

## - ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండటౌన్ ఆగస్ట్ 27 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడ లేని విధంగా మినీ అంగన్వాడి టీచర్లను గుర్తించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. మినీ అంగన్వాడి టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడి టీచర్లుగా అప్‌గ్రేడ్ చేయడానికి ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ఈరోజుతెలంగాణ రాష్ట్ర మినీ అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ వద్ద జరిగిన పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ విధులు, ఆయా విధులు రెండు నిర్వహిస్తూ ఎన్నో కష్టాలు ఎదుర్కొని గత 7 సంవత్సరాలుగా మినీ అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ స్థాపించి ప్రభుత్వానికి మీ సమస్యలను సామరస్యంగా తెలపడం వలననేడు రాష్ట్రంలో ఉన్న 3989మంది మినీ అంగన్వాడి టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడిలుగా అప్‌గ్రేడ్ చేశారని ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మిని అంగన్వాడి టీచర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి మాట్లాడుతూ తమకు ఎల్లవేళలా సహకరిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు, మంత్రులు జగదీష్‌రెడ్డి, సత్యవతి రాదోడ్‌లకు, ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ నేటి కార్యక్రమానికి విచ్చేసిమాకు శుభాకాంక్షలు తెలిపినందుకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్లగొండ జిల్లా మినీ అంగన్వాడి టీచర్స్ అధ్యక్షురాలు గుడిసె ఇందిర, బిఆర్‌టియు నల్లగొండ నియోజకవర్గ ఇంఛార్జ అవుట రవీందర్, ప్రధాన కార్యదర్శి సుహాసిని, కమిటి మెంబర్లు సబితా, రాములమ్మ, చంద్రకళ, శైలజ, అనూష, భాగ్య, ధనమ్మ, నాగేంద్ర, జయమ్మ, కమల, లలిత, జిల్లా మినీ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌తోనే ప్రజాహితమైన పాలన సాధ్యం: ఎమ్మెల్యే చిరుమర్తి



చిట్యాల రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌తోనే ప్రజాహితమైన పాలన సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన బోయ లక్ష్మీదేవమ్మ, వలిగొండ పార్వతమ్మ, బుస్సు అంజమ్మ, రెడపాక భారతమ్మ, కళమ్మ, అండాలు, కవిత, మమత, దేవిక, రమణ, లక్ష్మీ, సంగీత, రాధ, మరియమ్మ, మల్లమ్మ, భాగ్యమ్మలతో పాటు పలువురు మహిళా కార్యకర్తలు ఆదివారం బిఆర్‌ఎస్ మహిళా విభాగం చిట్యాల మండల అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖ మహేష్ ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే బిఆర్‌ఎస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ మహిళల కోసం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహిళలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నా రన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానన్నారు. సీఎం కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ ఎస్‌ను మూడవసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు బుస్సు అంజమ్మ, చెరుకుపల్లి మహేష్, బుస్సు ముత్తయ్య, బుస్సు అశోక్, రత్నం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూకీ కుట్టుమిషన్లు పంపిణీ చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట

పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లో ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి జూకీ కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. 215 మందికి ఈ మిషన్లను అందజేశారు. సూర్యాపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామనా న్నరు. రూ. 47,70,850తో జూకీ మిషన్లు కొని అందజేసినట్లు పేర్కొన్నారు. గతంలో 135 మందికి ఈ మిషన్లు పంపిణీ చేశామన్నారు. మరికొంత మంది మిగిలిపోయినందున వారికి కూడా మిషన్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. టైలర్ వృత్తిదారులకు ఈ మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని, అందమైన బట్టలను తయారు చేసి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆర్డీవో వీరబ్రహ్మచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిసి సంక్షేమ అధికారి అనసూయ, వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి:

ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్‌రెడ్డికి ఆలిండియా బంజారా ట్రస్టు భవన్ నిర్మాణానికి సహకరించాలని, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న బంజారా ట్రస్టు భవన్ నిర్మాణంతో పాటు సీసీ రోడ్డుకు నిధులు కేటాయి సు_న్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దారావత్ బాబూనాయక్, వాంకుడోతు వెంకన్న, మోతీలాల్‌నాయక్, విద్యాసాగర్, వస్రాం నాయక్, బంగారమ్మ, కౌన్సిలర్లు కమల చంద్రునాయక్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ



ప్రభాతవార్త, సూర్యాపేట

పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం 47 మంది మైనార్టీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పంపిణీ చేశారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. మైనార్టీల విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ప్రారంభించి రెసిడెన్షియల్ విద్యా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 138 మంది మైనార్టీలకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కులను అందించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనరారాయణగౌడ్, జడ్పీటీసి భిక్షం, డిఎండబ్ల్యువో శంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

## ఎమ్మెల్యే డాక్టర్ చందులమని

ఆలేరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:



రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, కర్ణాటక రాష్ట్ర డాక్టర్ శిరహట్టి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చందులమని అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలతో సహా రెండు మున్సిపాలిటీ కేంద్రాల్లో దాదాపు పది సమావేశాలు నిర్వహించామని బీజేపీ కార్యకర్తలను సీనియర్ నాయకులను కలుస్తూ నియోజకవర్గంలోని పార్టీ స్థితిగతులు తెలుసుకున్నామని వివిధ బూతులలో పర్యటించామని బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకుక పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, మండల పట్టణ అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర, బడుగు జహంగీర్, పులిపలుపుల మహేష్, మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పనా, నరేందర్, కల్లెం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో రూ. 2.74కోట్లతో నిర్మించనున్న 33/11కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. కేతేపల్లి మండలంలోని కాసనగోడు గ్రామంలో చేపట్టనున్న నేషనల్ హైవేనుండి కాసనగోడు బిటిరోడ్డు మరమ్మత్తు పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. బొప్పారం గ్రామంలో రూ. 1.44లక్షలతో చేపట్టనున్న కొర్లపహాడ్ బొప్పారం బిటిరోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల పండుగకు హాజరై తనవంతుగా రూ. 1,00,116 విరాళం అందజేశారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కె.ప్రదీప్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే కిషోర్

తుంగతుర్తి 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిఎస్ఐ చర్చి భవనానికి తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ తన వంతు సహకారంగా రూ.1 లక్ష విరాళం చర్చి కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు మాట్లాడుతూ చర్చి నిర్మాణం కోసం అడిగిన వెంటనే విరాళం అందజేసిన ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ దొంగరి శ్రీను, కడారి దాసు, బల్లెం ప్రవీణ్, బల్లెం నవీన్, సత్యనాథం, ప్రభాకర్, మెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.